Reg. No. 1118. 311 545 నిత్యపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Monday, 16-8-43 No. 115

వెల్సు, ఈడెనులు మాస్కో వెళ్లెదరు

చర్చిలు, రూజ్వెల్టుగార్లకు స్టాలిను లేఖ వ్రాసెను

ఆఖరు విజృంభణకు మిత్రనాయకుల సన్నాహాలు

లండను, ఆగస్టు 16:—

క్విబెక్ సభ సమాప్తముకాగానే బ్రిటిషు విదేశాంగ మంత్రి ఈడెన్‌గారును, అమెరికా ప్రభుత్వ కార్యదర్శి సమ్నర్ వెల్సుగారును మాస్కో వెళ్లుచున్నారు. వీరిని రష్యాపంపు నిర్ణయమును చర్చిలు, రూజ్‌వెల్టుగారలు గావించిరి. సిసిలీ యనంతరము యుద్ధమును పరిసమాప్తముగా నించుటకై అమెరికా బ్రిటనులు కలిసి కయారు చేయుచున్న ప్లానునందలి వివరములు నన్నిటికి ఈ యిరువురు రాయబారులు మార్షలు స్టాలినకు తెలియజేయుదురు. అని డెయిలీహెరాల్డు పత్రిక క్విబెక్ విలేఖరి తెలిపెను.

స్టాలినకు ఆహ్వానము

ప్రస్తుతము జరుగుచున్న సంభాషణల స్వరూప స్వభావములను గూర్చి సోవియటు ప్రభుత్వమునకు అపోహలు కలిగెనని తలచుటకు కారణము కనబడదు. ఇదివరకు గూడ చర్చిల్ రూజ్‌వెల్టుసమావేశాలు జరిగియుండెను. అప్పుడుగూడ యెట్టి అపోహలు సోవియటు వారికి లేకుండెను. మార్షలు స్టాలినుగారు ఈ సభలకు వచ్చుచో తమకు పరమానందము కలుగునని ఉభయులు స్టాలినకు స్పష్టముగా తెలిపిరి. ఐనను, 'రెడ్ ఆర్మీ' సర్వసేనాధిపతియగు స్టాలిను ఇప్పుడు రష్యాలో జరుగుచున్న మహత్తరమైన యుద్ధకా[illegible]పరామర్శింపవలసియుండుటచే రష్యాను[illegible] ఆయనవచ్చుట కనేకయిబ్బందులుండునను విషయము గ్రహింపబడుచున్నది.

చర్చిల్ రూజువెల్టుగారలకు స్టాలిన్ లేఖ

లండన్, ఆగస్టు 15:—

క్విబెక్ సభావసరమున మార్షల్ స్టాలిను చర్చిలు రూజువెల్టుగారలకొక లేఖపంపెనని లండనులో నొకవార్త వ్యాపించినట్లు అబ్జర్వరుపత్రిక డిప్లొమాటిక్ విలేఖరి ప్రకటించుచున్నాడు.

అధికారవర్గములు ధ్రువపరుపకపోయినను, ఈవదంతికి మంచి ఆధారములున్నట్లు కనబడుచున్నది. స్టాలినులేఖ అత్యంతసుహృద్భావపూరితమై యున్నదని యిచ్చట నమ్ముచున్నారు.

ఆంథోనీ ఈడెను చర్చిలతో పాల్గొనును

క్విబెక్, ఆగస్టు 15:—

రూజువెల్టు చర్చిలు సంప్రదింపులలో పాల్గొనుటకు బ్రిటిషు విదేశాంగ మంత్రి ఆంథోనీ ఈడెనుగారు క్విబెక్ తప్పక వచ్చెదరని చాలా నమ్మకమైన తావునుండి నేటిరాత్రి తెలియరచ్చెను. ఈడెన్‌గారి రాకకు సన్నాహములన్నియు జరిగినవి. రష్యాతో బ్రిటను, అమెరికాల సంబంధములనుగూర్చి ఈడెనుగారు సావధానముగా చర్చింతురని యిచ్చట చెప్పుచున్నారు. జర్మనీపై విజృంభించుటకు తయారగుచున్న ప్లానులను ఆయన రష్యాకు తెలుపునని తలపబడుచున్నది. మరియు, ఇటలీ లొంగిపోవు సమయము వచ్చినప్పుడు మిత్రమండలివారు ఇటలీని ఆక్రమించు విషయమునుగూడ ఈడెనుగారు చర్చింతురని తెలియచున్నది

అనేక ముఖ్యనిర్ణయములు

వాషింగ్టను, ఆగస్టు 15:—

మూడురోజులనుండియు చర్చిలుగారు న్యూయార్కు స్టేటునందలి హైడ్‌పార్కులో ప్రెసిడెంటు రూజువెల్టుతో సంప్రదించుచుండెనని వైట్‌హౌసునుండి ప్రకటన వెలువడినది. ఈవారము క్విబెకు బయలుదేరి వెళ్లుటకు పూర్వము ప్రెసిడెంటు రూజువెల్టు వాషింగ్టను తిరిగివచ్చును.

నీరియువురు యిచ్చటకే అనేకముఖ్య నిర్ణయములు గావించిరని యు, క్విబెకులో చర్చిలుగారు రూజువెల్టుతో సంప్రదింపులు జరుపునని యు, కలసికొనగోరిన ఉభయపక్ష నేతాధిపతులు ఈ నిర్ణయముల నాధారముచేసికొని పని ప్రారంభింపవీలుగునని యు ప్రకటన నూ దించుచున్నది.

మెస్సినావైపుకు జర్మనుసేనల ఉపసంహరణ

లండను, ఆగస్టు 15:—

సిసిలీ తూర్పుతీరాన జర్మను వెనుకసేనలు సంబంధమును తెంపుకొన్నవి. జర్మనుసేనలు మెస్సీనావైపుకు ఉపసంహరించుకుంటున్నారు. రెండాజోనుంచి బయలుదేరిన అమెరికనుసేన ఉత్తరదక్షిణములుగ పోవుచున్న లోపలదారిని ఛేదించిరి. గాని అప్పటికే జర్మనులు తప్పించుకుపోయిరి.

ఉత్తరాఫ్రికా మిత్రకార్యాలయమునుంచి నేడు వెలువడిన ప్రకటన:— శత్రువులు రహదారులను బాగా ఛేదించినా, పురోగమించవలసిన భూభాగం కష్టమయియున్నా, మిత్రసేనలు బాగా ముందుకు పోయినవి. అష్టమ సేన బోస్తాప్రాంతానవున్న ఫ్యూంక్రెడో, పీడిమాంటెలను పట్టుకొనినది. సప్తమ సేనపట్టి, సజాంపెలోను పట్టుకొనెను. అమెరికన్ యుద్ధనౌకలు మిరాజోపై దెబ్బతీసినవి.

ఎట్నా చుట్టినట్లే

ఫ్యూంక్రెడో ప్రాంతాన వున్న రాయిటర్సు ప్రత్యేక విలేఖరి ఇల్లా వ్రాస్తున్నాడు. సిసిలీ యుద్ధసంరంభం ఆఖరు ఘట్టం చేరింది. జర్మనులు ఇటలీకి ఆత్రంగా పారిపోతుండే సన్నాహంలోనున్నారు. అలా పారిపోయేవారిని మిత్రసేనలు అడ్డుకోలేకున్నవి. చెడగొట్టబడిన వంతెనలను మరమ్మతుచేసి, పరిరోడ్లు వేసుకొని మందుగుండులను తీసివేసి మిత్రసేనలు పైకివచ్చేప్పటికి ఈ కాలహరణం జరుగుతోంది. ఫ్రాంకవిల్లానుంచి జర్మనులు తప్పించుకపోయిన గంటతరువాతతీరానికిపోయేరోడ్డున అమెరికనులు కొట్టేశారు. ఫ్రాంకవిల్లాన అమెరికనులు చేరుటతో ఎట్నాను కొంచెమించుమించు చుట్టినట్లే అయినది. తూర్పుతీరాన ఉన్న పట్టణాలను బ్రిటిషుసేనలు ఆక్రమించుటతో ఈవలయము పూర్తిఅయినట్లే

మిత్రసేనల పురోగమనాన్ని ఆలస్యం చెయ్యటానికి, ఈ మధ్యలో జలసంధిదాటిపోవటానికి యెన్ని మాయలైతే చెయ్యగలరో, జర్మనులు అన్నీ చేసిచూడిస్తున్నారు. ఈలోపున సాధ్యమైనంతసేనను పైకి దేరదీస్తున్నారు.

మిత్రసేనల జాగ్రత

ఉత్తరాఫ్రికానుండి రాయిటర్సు ప్రత్యేకవిలేఖరి ఇల్లా వ్రాస్తున్నాడు:— గత 24 గంటలలో జర్మనుసేనల ఉపసంహరణ త్వరితగతిని సాగుచున్నది. రెండాజోపతనం దీనికిమరింతకారకమైనది. మధ్యరంగాన పడిన మేమను ఎట్నాయినా తీరానికి రప్పించటానికి జర్మనులు నిస్పృహతో భగీరథయత్నం చేస్తున్నారు. పాల్మీ, పెజ్జోలమధ్యనూసిల్లా, బగ్నారోలమధ్య తప్పించుకోపోతూన్న అక్షసేనలపై మిత్రవిమానములు బాంబులు వేసినవి. శత్రునౌకలు తప్పించుకపోకుండా జలసంధుల కిరువైపులను మిత్రనావలు జాగ్రతగా కాపుకాసినది.

ఇటలీపై బాంబులు

ఇటలీకానను దక్షిణ సిసిలీనుంచి మిత్రవిమానాలుపోయి శత్రులక్ష్యాలపై వంతెనలు, సైనికస్థావరములపైనను బాంబులువేసినవి. ఇటలీ విమానాలు ఆకాశములో విహరించెను. వాటితోకలపై పాతఫాసిస్టు గుర్తులు కనిపించలేదు. బడాగ్లియో ప్రభుత్వం గుర్తులున్నవి.

సిసిలీరంగంనుంచి కెనడియన్ సేనలు ఉపసంహరించినవను వార్తకు అట్టావాలో ఆధారం దొరకలేదు.

ఆదివారం అర్ధరాత్రిసమయమున ఉత్తర ఇటలీపై మరొకమారు ఉగ్రమయినదాడి జరుపబడెను. బాంబులు ప్రేలినధ్వని చాలా దూరము వినెను. నగరములో మంటలు కన్పించుచుండెను.

ఫ్రాన్సులో సెయింటు విమారుయందలి శత్రువిమానాశ్రయాలపై అమెరికను దినమానాలు యావాళ దెబ్బతీసెను.

స్విజర్లాండులో హెచ్చరికలు

జ్యూరిక్, ఆగస్టు 15:—

జ్యూరిక్, బేసిల్, పశ్చిమ స్విజర్లాండులో యీ రాత్రి విమానదాడి హెచ్చరికలు గావింపబడెను.

బర్లిను, మిలానులపై విమానదాడి

శత్రు స్థావరాలకు నష్టం

లండన్, ఆగస్టు 16:—

విమాన మంత్రిత్వర్గ ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

నిన్నరాత్రి బాంబరు విమానాలు మిలానులో బ్రెడా యుద్ధసామగ్రి ఫాక్టరీని యితర కర్మాగారములను, రహదారులను బాంబుచేసెను. ఈ నగరముపై యిది 17 వ దాడి. బాంబుదెబ్బలు లక్ష్యాలకు సూటిగా తగిలిన విషయము కంటికి కానవచ్చెను. మస్కిటోరకం విమానాలు బర్లిను లో లక్ష్యాలను బాంబుచేసెను. పోరాట విమానాలు రెండు శత్రువిమానాలను నష్టపరచెను.

ఫ్రాన్సు, బెల్జియములలో విమానాశ్రయాలు రైల్వేల విమానదాడులను గురియైనవి. ఛానెలు దీవులవద్ద ఒక జలాంతర్గామి ముంచబడెను. ఒకబాంబరు తప్పిపోయెను.

మిలానుపై నిన్నరాత్రి దాడి జరిగినందువల్ల అక్కడిప్రజల దినచర్యలు సరిగా జరుగుటకు ఆటంకం కేర్పడెను, టెలిగ్రాపుగాని టెలిఫోనులుగాని పనిచేయలేదు. టాక్సీలు, ట్రాములు రైళ్లు నడువలేదు. ప్రధానస్టేషను చాలా ధ్వంసమైనందున రైళ్లు బయలేరుటకు గాని, స్టేషనులోకి పోవుటకు గాని సాధ్యంకాకున్నది. నగరము మధ్యభాగము విశేషముగా ధ్వంసమయినది. అన్నిచోట్లలో మంటలు చెలరేగుచున్నవి. ప్రజలు భీతాహులై యున్నారు. యుద్ధమాని శాంతికి యత్నించాలని ప్రజలు ప్రదర్శనాలు చేసిరి.

బర్లినవాసుల మనోవ్యథ

మాడ్రిడ్, ఆగస్టు 13:—

చిన్నవిమానదాడులు ఒకవంక - రష్యాతో పోరాటం యింకోవంక యీ రెండు బర్లినువాసులను కలచివైచుచున్నవని ఒక స్వీయను వార్తాపత్రిక బర్లినువిలేఖరి వ్రాయుచున్నాడు.

బాలిక్ పాపన్‌మీద విమానదాడి

సిడ్ని, ఆగస్టు 15:—

లిబరేటరు విమానాలు శుక్రవారం రాత్రి దక్షిణ బోర్నియోలోని బాలిక్ పాపన్‌మీద పెద్దప్రేలుడు బాంబులుపడవేసినకారణమున శత్రువులయొక్క ముఖ్యతైల కర్మాగారములు తగులబడి అపారనష్టం చేకూరెను. మిత్రవిమానాలు 2 వేల మైళ్లకంటె ఎక్కువదూరము ఎగిరి యీ కార్యము సాధించెను. అన్ని విమానాలు సరాలములో వచ్చి చేరెను. తైలకర్మాగారములు తగులబడిన మంటలు వైమానికులకు చాలాదూరము కన్పించెను. చాలా విశాలభాగము ఒకేమంటగా కన్పించుచుండెను.

ముఖ్యమగు యీ యుద్ధపరిశ్రమలపై జరిగిన తాకిడివల్ల శత్రువుకు అపార నష్టంకలిగెననియు వాటిని మళ్లీ మరమత్తుచేయటానికి కొన్నివేలు పట్టవచ్చునని యు తెలుపబడుచున్నది. కనీసం 7 నూని కర్మాగారములు యీ దాడియాలమున ధ్వంసమైనవి.

వాషింగుటను, ఆగస్టు 15:—

శత్రువుతో యుద్ధచర్యలందు అరు అమెరికను యుద్ధనావలు అందు పిలిరెల్ అను జలాంతర్గామి మాడాక్సు అనే డిస్ట్రాయరు సహా మునిగినవని నౌకాశాఖ యీదినం ప్రకటిస్తున్నది.

హిందూ-ముస్లిం సమాధానం అవసరము

భారతదేశం అవిభాజ్యము

మహాదేవ దేశాయి వార్షికసభలో ఉపన్యాసములు

మదరాసు, ఆగస్టు 16:—

జాతీయ విద్యార్థి సంఘంవారు గోఖలే హాలులో నిన్న సాయంకాలం శ్రీ॥ శ్రీ॥ మహాదేవ దేశాయిగారి మృత వార్షికోత్సవం జరిపిరి. డా॥ సుబ్బరాయనుగారు అధ్యక్షత వహించిరి. పేరి సుందరంగారు (సింహళం) ఉపన్యసించిరి.

డా॥ సుబ్బరాయనుగారు మహాదేవదేశాయిగారి గుణములను కొనియాడుచు, దేశ రాజకీయ పరిస్థితులను విచారించినచో నిర్బంధంలో నుండుటకన్న దేశాయిగారిపలె చనిపోవడమే మేలేమో అనిపిస్తుంది, కాని గాంధి మహాత్ముని సన్నిహితుడై వారి జీవితాంతర్యములను చక్కగ చిత్రించగల సమర్థుడు ముందుగ చనిపోయెనేయని విచారముగా నుండనిరి.

గత ఆగస్టులోని కాంగ్రెసు తీర్మానము గురించి మాట్లాడుచు, ఆ తీర్మానములో అన్ని రంగుల జాతులవారికి జాతీయ ప్రభుత్వమున గల నూతనప్రభుత్వ విధానం సూచింపబడెననియు, ఆ దిబహుశ మనపాలకులకు నచ్చలేదేమో కదనియు, ఎన్ని చెప్పినా ఎన్ని ప్రకటనలు గావించినా వారు చెప్పే స్వయం నిర్ణయసూత్రం తెల్లజాతుల నుద్దేశించిమాత్రమే చెప్పబడుచున్నట్లు కనబడుచున్నదనియు డా॥ సుబ్బరాయనుగారు తెలిపిరి.

పేరి సుందరంగారు

పేరి సుందరంగారు ఉపన్యసించుచు, మహాదేవదేశాయిగారి మరణంవలన సింహళంలోని భారతీయకార్మికులు మంచి మిత్రునిని పోగొట్టుకొనిరి. దేశాయిగారు ఈదేశంలో జాతీయభావం నెంపొందించి స్వాతంత్ర్యబోధనకి పునాదులువేసిన మహాదేశాభిమానియని కొనియాడిరి. దేశాన్ని విభిన్నంచేయరాదనియు, అల్పసంఖ్యావర్గములకున్న అనుమానాలు పోగొట్టుటకు అధికసంఖ్యాకవర్గాలు ప్రయత్నించాలనియు పేరి సుందరంగారు సలహా చేసిరి. భారతీయ నాయకులు తమ అనుభవాన్ని ఉపయోగించి, హిందూ ముస్లిము క్రైస్తవ వివాదాలన్ని సమసిపోవునట్లు కృషి చేయుదురని ఆశించుచున్నానని రి.

డా॥ సుబ్బరాయనుగారు ముగింపు ఉపన్యాసంలో తిరిగి పకిస్తానుగూర్చి దెల్పుచు, మహమ్మదీయులు అత్యల్పసంఖ్యగానున్న మదరాసురాష్ట్రంగూడ ముస్లిము స్థానానికి ఎన్నికలలో లీగుప్రతినిధులే గెలుతురనియు, పకిస్తానువాంఛ ముస్లిములకు ప్రబలినదనియు, కనుక వారికి స్వయంనిర్ణయాధికారం యిచ్చివేయకున్నచో దేశానికి మోక్షం లేదనియు, తన అభిప్రాయంగా తెలిపిరి.

దోహదులో పోలీసు కాల్పులు

అహమదాబాదు, ఆగస్టు 11:—

పంచమహాల్సుజిల్లాలో దోహదులో 100 మంది మనుష్యులు పక్క ధాన్యము గిడ్డంగిలో చొరబడి దోచుకుంటూ వుండగా పోలీసువారు వచ్చి దోపిడిని నిలిపివేయడానికి మొదట ప్రయత్నించారు. పోలీసువారి ప్రయత్నము విఫలమైనందునవారు ప్రజలమీద తుపాకులను కాల్చారు. అందువల్ల ప్రజలలో ముగ్గురు చనిపోయారు. పోలీసువారక్కడ యేడుగురిని అరెస్టుచేశారు.

కారాచేవ్ రష్యనుల స్వాధీనమైనది

మాస్కో, ఆగస్టు 15:—

కారాచేవ్ రష్యనుల స్వాధీనమైనట్లు అధికారిత్వా ప్రకటించబడింది. బ్రియాన్‌స్కుకు తూర్పుగా 26 మైళ్లదూరంలో బ్రియాన్‌స్కు - ఓరెలు రైలు మార్గంమీద కారాచేవు వున్నది. బ్రియాన్‌స్కుకు పిమ్మట జర్మనులకిది ప్రధాన రక్షణకేంద్రం. స్మాలెన్సుకు తూర్పుగా ఏర్పడిన ఉపద్రవాన్ని ఎదుర్కొనేటందుకై జర్మనులు కొత్తసైన్యాలను రప్పించారు.

రాయిటర్సు ప్రత్యేకవిలేఖరి ఇల్లా వ్రాస్తున్నాడు:— స్మాలెన్స్కుకు తూర్పున ఉపద్రవ మేర్పడినదని జర్మన్లు కొత్తసేనలను రప్పించిరి. వాటిని ముందుకు విజృంభించుచున్న రష్యనుసేనలపై పురికొల్పిరి. స్మాలెంస్కు బ్రియాంస్కుల మధ్య జర్మనుసేనలను రష్యనులు భగ్నమొనర్చిరి. దానికిబదులుగ జర్మనులు తీవ్రముగా విజృంభింపజూచుచున్నారు. స్పాస్ డెమెంస్కుకు పశ్చిమాన తీవ్రంగా పోరు సాగుతోంది. మూడురోజులు అల్లా-జరిగాక రష్యనుసేన 5 మైళ్లు ముందంజవేసింది. 319 పట్టణాలను, గ్రామాలను పట్టుకొని కి వేల జర్మనులను తుడిచిపెట్టిరి. 60 టాంకులను, 60 ఫిరంగులను శిథిలమొనర్చి, శత్రు ఆయుధ సరంజామాను రష్యనులు వశమొనర్చుకొనిరి. భారాన్ఖ్ చుట్టూ జర్మనులు నిలచి పోరుచున్నారు. క్రమంగా ఓడిపోతూ కేమ ఆయుధాలను విడచిపోవుచున్నారు. కారాచేవుకు 14 మైళ్లదూరానవున్న నవ్వ్యా పట్టుపడెను. ఆపేరుతోనే వున్న బ్రియాంస్కు 30 మైళ్ళ దక్షిణానవున్న ప్రాంతము ఆక్రమింపబడెనని యెంచబడెను. ఈవైపు పరుగెత్తుచున్న రష్యనుసేన డిమిట్రావ్‌స్కు, ఆర్లావ్‌స్కీలకు 16 మైళ్ళ దూరమున వున్నది.

సోవియటు ప్రకటన

ఆగస్టు 15 వ తేదీన బ్రియాంస్కుదిక్కుగా వస్తున్న మనసేనలు శత్రు ప్రతిఘటనను విధివిధిగ ఎదుర్కొని కారాచేవ్‌ను పట్టుకొన్నవి. ఆదిశను పురోగమనం సాగించి 8½ మైళ్లదూరము పురోగమించినది. 70 జనావాసములను పట్టుకొనెను. మధ్యన అడ్డువచ్చిన శత్రుసేనల ప్రతిఘటనను లక్ష్యముచేయలేదు. స్పాస్ డెమెంస్కు ప్రాంతాన మనసేనలు ముందుకుపోతూ ఉత్తమస్థానములను చేరుచున్నవి. ఇతర రంగాలలో విమానాలు వెనుచూచి వచ్చుచున్నవి. కొన్నిచోట్ల ఫిరంగుల ప్రతిధ్వనులు కొనసాగుచున్నవి.

[illegible] నష్టం

ఆగస్టు [illegible], అన్ని రంగాల్లోనూ 70 జర్మను టాంకులు చెడగొట్టబడెను. లేదా నాశనము చేయబడెను. 64 విమానాలు పడగొట్టబడెను. ఓరెల్ రైలుమార్గాన కారాచేవ్ బ్రియాంస్కుకు 25 మైళ్లున్నది. బ్రియాంస్కు త్రోవలో యిదే పెద్దపట్టణం.

బెంగాలు ఆర్థికస్థితి

భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి

కలకత్తా, ఆగస్టు 14:—

రాష్ట్రంలో పశ్చిమభాగంలో యుద్ధం కల్లను, ఋతువు సంబంధమైన వరదలు చాలా జిల్లాలలో కలుగుటవల్లను, రాష్ట్రమందంతటను కూడా ఆర్థిక సంబంధమైన దుస్థితి మిక్కిలి అధికంగా కలుగుటవల్ల బెంగాలు ప్రభుత్వమువారికి ప్రస్తుతం ఆత్యధికమైన ఆందోళనం కలిగింది. అధికంగా ధనసహాయమును చేయవలెనని కోరుతూ రాష్ట్రీయ ప్రభుత్వమువారు యిదివరకే యిండియా ప్రభుత్వమువారికి చాలా విజ్ఞప్తులను పంపారని ప్రభుత్వోద్యోగులద్వారా తెలిసింది.

ఈ విషయమునుగురించి యిండియా ప్రభుత్వమువారితో మళ్లీ స్వయంగా చర్చించుటకున్ను వారు వెంటనే ధనసహాయమును చేసేలాగు ప్రయత్నించుటకున్ను బెంగాలు ఆర్థికమంత్రి కులశేఖరణ గోస్వామిగారు రానున్న వారంలో ఢిల్లీ వెళతారనికూడా తెలిసింది. (అ. ప్రె)

కలకత్తాలో తిండిలేక జబ్బుపడినవారికి చికిత్స

కలకత్తా, ఆగస్టు 15:—

తిండిలేకపోవడంవల్లను సరియైన పుష్టి కలగక పోవడంవల్లను ప్రాణాపాయస్థితిలో పడివున్న ప్రజలకు వెంటనే చికిత్సచేయడం మిక్కిలి అవసరమైన విధియని బెంగాలు ప్రభుత్వంవారు గుర్తించినందున యిటువంటి మనుష్యులను ఆసుపత్రులలో చేర్చుకొనివారికి చికిత్స చేయడానికి కలకత్తానగరంలో రెండు ఆసుపత్రులలో యేర్పాటులు చేయబడెను. అని బెంగాలు ప్రభుత్వంవారు ప్రకటించారు.

మాస్కో రేడియో కథనం

కార్కోవ్‌కు పైరుతినవున్న శత్రుసేనలపైనా, పోల్టవా, క్రాస్నోగ్రాడ్‌లపైనా శుక్రవారం సోవియట్ విమానాలు దాడి సలిపినవి. చాల రైలుబండ్లకు దెబ్బలు తగిలెను. మంటలు లేచెను. ప్రేలుడు ధ్వనులు విపరీతముగ వినిపించెను. ఆరాత్రియే శత్రువులున్న బ్యాబోటిన్, స్టేమను, వాల్కీ పట్టణములపై బాంబులు వెయ్యబడెను. మన విమానాలు రెండు కనిపించటంలేదు. అని మాస్కోరేడియో ప్రకటించెను.

రోము అరక్షితమని ఆమోదిస్తారా?

రూజువెల్టు, చర్చిలు నిర్ణయించవలసిన విషయము

లండను, ఆగస్టు 15:—

రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాస్తున్నాడు:—

ఇటాలియను ప్రభుత్వము రోమును అరక్షితనగరముగా గావించిన ప్రకటనయొక్క పర్యవసానమును రూజువెల్టు అధ్యక్షుడు చర్చిలు ప్రధానిగార్లు ప్రధానముగా ఆలోచించి నిర్ణయించవలసిన విషయము. జర్మనీ ఇటలీమీద జరుగవలసిన యుద్ధచర్యలతో యీ నిర్ణయము తో ముఖ్యముగా సంబంధమున్నది. కాన ఈ విషయం క్విబెకు సంభాషణలలో చర్చకు వచ్చునని ఊహింపబడుచున్నవి.

సైనికలక్ష్యాలు తొలగిస్తే రోమును బాంబుచేయరు

మిలిటరి పనులకై రోమునగరము వాడబడదని ఖండితముగా తెలియజేస్తే ఆపట్టణము అరక్షితనగరముగా భావింపబడునని విషయాలు బాగా తెలిసిన ఒకవ్యక్తి యీ వారాత్రి చెప్పెను. రోముయొక్క చారిత్రాత్మక కట్టడములను ధ్వంసం చేయుటకు ఆనగరము బాంబు చేయబడుట లేదు. సైనిక చర్యలు అక్కడ ఆపివేస్తే బాంబుచేయుటమాని వేయబడును.

ఉభయపక్షాలు ఒప్పవలసియున్నది

రోమును అరక్షితనగరమని ఇటాలియను ప్రభుత్వం ప్రకటించినంత మాత్రాన అది అమలులో రాజాలదు. యుద్ధకక్షిదాన్లు ఉభయపక్షాలవారు ఆ ప్రకటనను ఒప్పుకొంటేనే గాని ప్రయోజనం లేదని రోము రేడియో చెప్పెను. అంతర్జాతీయ సాంప్రదాయాల ననుసరించి అందుకు జరుగవలసిన పనులు నిర్వర్తింపబడ్డట్లు శత్రువుకు విశ్వాసం కలిగితే తప్ప యీ ప్రకటనను వారు అంగీకరింపరు. రోమునగరములో యుండే పురాతనవస్తువులు, కట్టడాలు బాంబులచే పాడుకాకుండవలెనను ఉద్దేశ్యంతో ఇటాలియను ప్రభుత్వము యీ నిర్ణయము చేసినది ప్రపంచమున గల రోమను కాతలికు లందరికి రోము నగరము మతపీఠమై వెలయుచున్నది. అట్టిచరిత్రాత్మక పట్టణము శిథిలం కాకూడదని యీ చర్య తీసుకొనబడెను.

బ్రిటన్ వైఖరి

లండను, ఆగస్టు 15:—

ఏమరతులమీద రోము నగరము అరక్షిత నగరముగా అంగీకరింపవచ్చునే సంగతి బ్రిటను అమెరికా ప్రభుత్వాలు నిశ్చయించే వరకు రోము నగరము సైనిక లక్ష్యముగానే యుండునని అధికార వర్గాలవారి అభిప్రాయమై యున్నది. యీ విషయమై ఎట్టి ఊహలు గాని ఎవరును తెలుప సాహసించుటలేదు.

ఇటలీసేనలు ఉత్తర ఇటలీ ఖాళీచేస్తున్నవి

స్టాక్‌హోం, ఆగస్టు 16:—

ప్రస్తుతము జర్మనుల ప్రధానకార్యాలయము గానుండే పరోనాను ఇటాలియను సేనలు ఖాళీచేశాయనిన్నీ ఉత్తర ఇటలీఅంతయును కూడాత్వరలో పూర్తిగా ఖాళీచేయనున్నిన్నీ స్వాంస్కా డాగ్ బ్లాడెట్ పత్రికకు బర్నునుండి వార్త అందినది.

జర్మనులు పోనడిగేటువద్ద తమ రక్షణ శ్రేణిని తొందరగా నిర్మించుకొనుచున్నారని కూడా యీ వార్త తెలుపుచున్నది.

బ్రెన్నెరుకనుమద్వారా జర్మను సేనలు వస్తున్నవి

ఉత్తర జర్మనీనుండి బ్రెన్నెరు కనుమద్వారా సైనికులు యుద్ధసామగ్రి గల బండ్లు అనేకముగా వస్తున్నవనియు, దక్షిణమునుండి కూడా సామగ్రి రవానా యగుచున్నదనియు స్టాక్‌హోమునుండి రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాయుచున్నాడు.

అగ్రహారం అమ్మకము

నర్సారావుపేట తాలూకా, ఒంగోలు - గుంటూరురోడ్డుమీద ఒక అగ్రహారం అమ్మకానికి గలదు. రోడ్డునుంచి ఒక్క ఫర్లాంగుదూరంలో నుండును. మోటారుకార్లు సౌకర్యం వున్నది. సంవత్సరానికి యా. 7000/-లు ఆదాయం వచ్చే 2000 ఎకరాల విస్తీర్ణంగల మెరకభూములు గలవు. ఈ విస్తీర్ణం మొత్తములో అగ్రహారం స్వంతసాగుబడిక్రిందనున్న భూమికూడా చేరియున్నది. రాబడి మొత్తములో అగ్రహారం స్వంతసాగుబడిలో వచ్చేరాబడికూడ కలిసియున్నది.

(2) ఒక యకరం విస్తీర్ణంగల ఆవరణలో ఒక పెద్ద పెంకుటిలోగిలికలదు. (3) 1½ ఎకరాల విస్తీర్ణంగల పెద్ద ఆవరణలో ఒక పశువులశాలయును, చిన్నయిల్లు కలదు. ఇవి రెండుకూడా గ్రామానికి మధ్యలో నున్నవి. మంచిస్థితిలో నున్న ధర మూడు రూ. 2,00,000/-. వివరాలకు బాక్సు నెం. 939 c/o ఆంధ్రపత్రిక, మద్రాసునకు వ్రాసి తెలిసికొనవచ్చును.



కావలెను

ఊరవకొండ కో-ఆపరేటివు స్టోర్సులో పనిచేయుటకు సెలకు 35 రూపాయలు జీతముపైన ట్రయినింగు పొందిన ఒక మానేజరు కావలయును. అప్లికేషన్లు 25-8-43 తేదీలోపల ఆఫీసుకు చేరవలెను. సెలెక్టెడ్ కాండిడేటు రు. 250-0-0 డిపాజిట్ కట్టవలెను.

బి. సదాశివయ్య సెట్టి,
సెక్రటరీ.
ఊరవకొండ కో-ఆపరేటివ్ స్టోర్సు లిమిటెడ్

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 1943-1944 సంవత్సరము కృష్ణా జిల్లాబోర్డు ఆధీనములోనున్న కృష్ణా జిల్లా దివితాలూకా విశ్వనాధపల్లి గ్రామములోనున్న ఫస్టుక్లాసు లోకల్ ఫండు రేవువద్ద 1944 సంవత్సరము మార్చి 31 వ తేదీ అర్ధరాత్రివరకు సుంకములు వసూలు చేయు హక్కును కృష్ణాజిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుగారి వలనగాని వారి అనుమతి పొందిన బందరు లోకల్ ఫండు అసిస్టెంటు ఇంజనీరుగారివలన 11-10-43 పగలు 11 గంటలకు విశ్వనాధపల్లివద్ద వేలం వేయబడును. పూర్తివివరములు కోరువారు కృష్ణాజిల్లాబోర్డు శిక్షకరీగార్కి వ్రాసి తెలిసికొనవచ్చును.

డి. మహంతి,
స్పెషల్ ఆఫీసరు, చిలకలపూడి.

నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే తిరుపతిలో బ్రహ్మోత్సవం

యుద్ధ పరిస్థితుల వలనను, రైళ్ల రాకపోకలు తగ్గించుట వలనను ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే కంపెనీవారు, తిరుపతిలో బ్రహ్మోత్సవానికి పోవు యాత్రికులకు రైళ్లలో ప్రత్యేకస్థలము యేర్పాటుగాని తగ్గింపురేట్లుగాని ఇవ్వజాలరు.

మామూలు రైళ్లలోగల స్థలమునకు సరిపోయినన్ని టిక్కెట్లను జారీచేసిన వెంటనే బుకింగు నిలిపివేయబడును. కాబట్టి, యీ బ్రహ్మోత్సవానికి వారి మంచికొరకే యాత్రికులు తిరుపతికి ప్రయాణం చేయవద్దని యిందు మూలముగా తెలియజేయడమైనది.

నోటీసు

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి ప్యాకింగుకు. 9 అణాలు పంపుడు. పి. పి. పి. గా పంపబడవు. B (2-82)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO.
P. B. 330, LAHORE.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్స్,
రాజమండ్రి.
ప్రకటన

పౌష్టిక ఔషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగా పెరిగిపోయినవి. అందుచే మేము మూడు కొన్ని మందులకు ధరలను కొద్దిగా హెచ్చింపవలసి వచ్చినది. మరియు జనరలుగ ఇచ్చుచున్న రాయితీ అణాలు కమీషనును కూడ తగ్గించడమైనది. గాన ఈవిషయము అందరకును తెలియజేయడమైనది.

ఇట్లు
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.



కంటలపంచాంగం

స్వభాను సం॥ శ్రావణ బ॥ ద్వితీయ 1943 సం॥ ఆగస్టు 17 మంగళవారం

మం॥ ద్వి రా 9-55 శత మ 2-33 శ్యా రా 8-35 ల 10-5 కు.

బు॥ తృతీయ ఆగస్టు 18 బుధవారం

బు॥ తృ రా 7-51 పూభా మ 1-10 శ్వం రా 10-19 ల 11-51 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ శ్రావణ బ॥ ప్రథమ
సోమవారము

మిత్రరాజ్యాలు—స్వయంనిర్ణయ సిద్ధాంతం

గత మహాసంగ్రామమున మిత్రమండలి జర్మనీ నోడించి, అమోఘమగు విజయమును సాధించినది. కాని విజయ లక్ష్యమగు శాంతిని మాత్రము నెలకొల్పుకొనలేకపోయినది. వర్సెయిల్సు సంధిపత్రముపై సంతకములు జరిగిన మరుక్షణమునుండియే మిత్రదేశములు ఇతర దేశములు మూడ, కొలది వత్సరములలోనే మరల రానున్న మహాసంగ్రామమునకు రాజకీయముగను సైనికముగను సిద్ధపడుటకు ప్రారంభించినవి. వారు తలచినట్లే, మొదటి ప్రపంచమహాసంగ్రామము ముగిసి ఇరువది యేండ్లయినను తిరుగకముందే, ప్రపంచ మంతయు అత్యంతదారుణమగు మరియొక మహాసంగ్రామమునకు గురి కావలసివచ్చినది.

సంగ్రామము లంతరించి ప్రపంచమున శాంతి సౌఖ్యములు పెంపొందగలవని ఆశించిన ప్రెసిడెంటు విల్సనువంటి అమెరికను నాయకుల కిది యెంతయు ఆశాభంగము గల్గించెననుట శ్చయము. కాని, నాటికిని నేటికిని వ్యవహారములయందు కొంతభేదము గలదు. అపుడమెరికా, మిత్రమండలి తరఫున సంగ్రామమున దిగుటకు ముందు బ్రిటనుతోగాని, ఇతర మిత్రరాజ్యములతో గాని సంగ్రామాశయముల గురించి ఏవిధమగు ఒడంబడికను గావించుకొనకుండ బేషరతుగా మిత్రరాజ్యముల చేరినది. అందుచే సంగ్రామాంత్యమున సంధి సమాలోచనల సమయమున విల్సను మహాశయుడు, యుద్ధకారణములగు పరరాజ్య కాంక్షను, మిత్రప్రభుత్వ నాయకుల హృదయములనుండి తొలగింప ప్రయత్నించియు విఫలుడయ్యెను.

ఈ సారి అట్టి పరిస్థితు లేర్పడకుండ చేసుకొనుటకే రూజ్వెల్టు - అమెరికాను మిత్రరాజ్యముల తరఫున సంగ్రామమునకు దింపుటకు పూర్వము సంగ్రామాశయముల గురించి చర్చిలుతో సంప్రదించి, ఉభయులును గలసి "అట్లాంటిక్ చార్టరు"ను ప్రకటించిరి. "ప్రతిజాతి యు తనకిష్టమగు రాజ్యాంగనిర్మాణమును స్వేచ్ఛగ నెలకొల్ప వచ్చునని యు, ఆ సిద్ధాంతమును బ్రిటను అమెరికా ప్రభుత్వములు పూర్తిగ మన్నించుననియు" నా ప్రకటనయందు ఉభయులు వాగ్దాన మొనర్చిరి. కాని అట్లాంటికు ప్రకటన గావింపబడిన మరుక్షణము నుండియును మూడ, అందలి, జాతీయ స్వయంనిర్ణయ సిద్ధాంతమువ్యాప్తిని గురించి, అనేకవిధములగు సంశయములు [illegible] ప్రకటన [illegible] చర్చిలు ప్రధానియే—పార్లమెంటు నందు ప్రసంగించుచు - అట్లాంటికు చార్టరు భారతదేశమునకు గాని, బ్రిటిషు పరిపాలనయందున్న ఇతర దేశములకు గాని వర్తింపదని స్పష్టపరచెను. బ్రిటిషు సామ్రాజ్యములోని దేశములకు సంబంధించిన వ్యవహారములలో నితరులు జోక్యము గల్గించుకొనరాదని మూడ బ్రిటిషు నాయకులు మందలించుచుండిరి. భారతసమస్య బ్రిటను యొక్క స్వంత కుటుంబ వ్యవహారమనియు, అందు అమెరికా జోక్యము గల్గించుకొనవా దనియు అమెరికా నాయకులలో గూడ కొందరు దెలుపుచుండిరి. ఈ వ్యాఖ్యానము సంగీకరించుచో, మానవజాతి 50 కోట్లపైగా ప్రజలు ఐరోపా శ్వేతజాతుల పారతంత్ర్యమున బడి మగ్గుచునే యుండవలసి వచ్చును. కొన్నిజాతు లితరజాతులపై నిట్టి ఆధిపత్యమును చలాయించుచుండు నంతవరకును, ఇతర జాతులకు గూడ సామ్రాజ్యకాంక్ష రేకెత్తి, సంగ్రామములకు దోహద మొసగుటయం దాశ్చర్య మేమున్నది.

"మన శత్రువులు ఇటలీ, జర్మనీ, జపానులు మాత్రమేగాద" నియు, "మానవసౌఖ్యమును నాగరకవిజ్ఞానములను ఇంతకాలముగ నిరోధించుచున్న నిరంకుశత్వము, అసహనము, అన్యాయము, అశాంతియును గూడ మన శత్రువులే యనియు రూజ్వెల్టు అధ్యక్షు అట్లాంటిక్ చార్టరు ద్వితీయ వార్షికోత్సవ సందర్భమున స్పష్టపరచి యుండుట సంతసదాయకము. ఇవన్నియును గూడ సామ్రాజ్యతత్వముయొక్క భిన్నస్వరూపములే. ఈ విషయములో బ్రిటిషు సామ్రాజ్యతత్వమునకును, ఇతర సామ్రాజ్యతత్వములకును యే విధమగు భేదమును లేదు. కనుక, రూజ్వెల్టు అధ్యక్షుడు, ఈ మహాసంగ్రామమున విజయముగ విజయసంధ్యలైనను యెడల అక్షరాజ్యములు నోడించుటయె గాక, మిత్రరాజ్యములలో గూడ సామ్రాజ్యకాంక్షను పూర్తిగ నిర్మూలించి పాలితదేశముల దాస్యవిముక్తుల గావింపవలెను. లేనిచో మిత్రరాజ్యము లిపుడు గెలిచినను ప్రపంచమున సంగ్రామము లంతరింపవు. ప్రపంచమున అశాంతి యధికమై, మానవజీవితము దుఃఖభాజనముగనే యుండును. దానివలన ప్రపంచము ఇంతకంటెను దారుణమగు కొత్తసంగ్రామములకు గురి గావలసి వచ్చుచునే యుండును. ఇట్టి స్థితిని తప్పింపవలెనని యెడల, రూజ్వెల్టు, చర్చిలుతో నిపుడు సాగించు సంప్రదింపులయందు, ఇండియావంటి పారతంత్ర్యదేశముల స్వాతంత్ర్య ప్రతిపత్తిని గురించి తెల్పుకొనవలెను. లేనిచో, విల్సను మహాశయుని స్వయంనిర్ణయ సూత్రమువలెనే, రూజ్వెల్టు యొక్క అట్లాంటికు చార్టరు గూడ విఫలమగును.

భారతకమ్యునిస్టు పార్టి సెంట్రలుకమిటీ సమావేశం

బొంబాయి, ఆగస్టు 15:—

ఈనెల 25 తేదీనుంచి సెప్టెంబరు నెల మొదటి తేదీ వరకున్ను బొంబాయిలో భారత కమ్యునిస్టు పార్టీ సెంట్రలు కమిటీ సభలు జరుగనున్నవి. ఈసభకు యీ సంఘసభ్యులందరున్ను రాష్ట్రీయసంఘాల కార్యదర్శులున్ను కూడా వస్తారు. గత మే నెలలో పార్టీ కాంగ్రెసు సభలు జరిగిన తరువాత వేరు వేరు రాష్ట్రాలలో యీ పార్టీవారు రాజకీయంగా చేసిన పనినిగురించి యీ సభవారు చర్చిస్తారు. ఆహారపదార్థాలు, పంటలను హెచ్చుగాపండించడం, నాయకుల విడుదల మొదలైనవాటిని గురించి రాష్ట్రాలలో పార్టీవారు జరుపుతున్న సార్వజనిక ప్రచారమును గురించి ముఖ్యంగా సభవారు చర్చిస్తారు. ఈలాను చర్చించడంవల్ల తేలిన ఫలితమును, ఇప్పుడు దేశంలో ఏర్పడిన రాజకీయ స్థితినిబట్టి యీసారైనా సార్వజనిక ప్రచారమును జరపడానికి తగినపద్ధతులు సభవారు నిర్ణయిస్తారు.

నిమ్నజాతులకు ప్రత్యేక సౌకర్యాలు

ప్రభుత్వోద్యోగాలలో నూటికి 8 1/3 వంతు

ఇండియా ప్రభుత్వప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 14:—

ఇండియాప్రభుత్వంవారు నిమ్నజాతులకు కొన్ని సౌకర్యములను ఒసంగుచు ప్రకటన గావించిరి. అందు ముఖ్యవిషయములు:—

కేంద్ర ప్రభుత్వోద్యోగములలో నూటికి 8 1/3 వంతు వారికి ప్రత్యేకించుట కనీస వయస్సు నిర్ణయం 3 ఏండ్లు హెచ్చించుట, విద్యాలయములందు పరీక్షరుసుముత్తగించుట.

ఈ నిర్ణయమునకు గల కారణములను యిట్లు దెలిపిరి:—

"అదివరకు నిమ్నజాతులవడుచు 1935 ఇండియాచట్టంలో షెడ్యూల్డుతరగతులవడు వారికి ఉద్యోగాలలో భాగంగూర్చి 1934 నుండి అనుసరించుచున్న పద్ధతిని ప్రభుత్వం వారు పునరాలోచించిరి. 1934 లో నిమ్నజాతులలో విద్య ఎక్కువగ వ్యాపించనందున, వారికి ఉద్యోగాలందు కొంతభాగం ప్రత్యేకించుటవలన ప్రయోజనం ఉండదని చెప్పియుండిరి. అయినను యీ తరగతులందు అర్హతగల్గినవారున్నచో పోటీ పరీక్షచేసి నియమించవలసిన ఉద్యోగాలలోగూడ వారినే నియమించాలని ఉత్తరువు చేసియుండిరి. కాని దాని ఫలితంగా వారికి ఎక్కువ ప్రాతినిధ్యం లభించలేదు. అర్హులగు అభ్యర్థులు లభించకుండుటే దీనికి కారణమని ప్రభుత్వంవారు ఎరింగితము, యీ తరగతులవారికి కొన్ని స్థానాలు ప్రత్యేకించినచో అర్హత సంపాదించుటకు ప్రోత్సాహకరంగా నుండునని నిశ్చయించిరి. వయోనిర్ణయం సడలించుట, విద్యాభేదన సౌకర్యాలిచ్చుటగూడ షెడ్యూల్డు తరగతులంగ అర్హులగు అభ్యర్థులు తయారగుటకు ప్రోత్సాహకరంగానుండును. కనుక యీ దిగువ నియమములను అమలుజరుప నిశ్చయించిరి.

ఇతరతరగతులవారి జనసంఖ్యతో పోల్చి చూచిన షెడ్యూల్డు తరగతులకు ఉద్యోగాలలో 12½ వంతు రావలసియున్నది. కాని 8 1/3 వంతు వారికి ప్రభుత్వోద్యోగాల ఖాళీలలో ప్రత్యేకించిన పరిపోవుచున్నందు యీ తరగతులందు అర్హులగు అభ్యర్థులు ఎక్కువైనచో యీ వంతు ఎక్కువచేయబడును.

కొత్తనిబంధనలు ఇండియాప్రభుత్వోద్యోగాలలో [redacted] నియమించు ఖాళీలకే వర్తించును. [redacted] వర్తించవు. 10, 11 తరగతి సంగ్రాహులు సర్వీసులకు సబార్డినేటుసర్వీసులకు వర్తించును. ప్రత్యేకార్హత లవసరమయి, సాంఘిక విభాగనియమము వర్తింపని ప్రత్యేకోద్యోగాలకు యీ నియమం వర్తింపదు.

రైల్వేలందు నాఖరీ కార్మికపనులకు తప్ప తక్కిన ఉద్యోగాలన్నింటికి వర్తించును. రైల్వే కంపెనీలకు గూడ యీ నియమం అనుసరింప కోరబడును.

షెడ్యూల్డు తరగతుల అభ్యర్థులకు గల కనీస వయోనియమం అన్ని ఉద్యోగాలకు 3 సం॥లు హెచ్చింపబడును.

పరీక్షలకు రుసుములందు షెడ్యూల్డు తరగతులవారు ¼ వంతు చెల్లించిన చాలును.

8 నెలకు మించిన ఖాళీలకుగూడ యీ నియమము వర్తించును. షెడ్యూల్డు తరగతులేవో, ఇండియా ప్రభుత్వం 1936 లో ప్రకటించియుండెను.

బొంబాయిలో ఉర్లగడ్డ కరవు

బొంబాయి, ఆగస్టు 15:—

బొంబాయి నగరంలో దినానికి వేయి మంది పదిహేనువందలవరకు బంగాళాదుంపల బస్తాలు ఖర్చగును. కాని ప్రస్తుతం నూరుబస్తాలకన్న ఎక్కువ దొరకడం లేదు. బంగాళాదుంపల కరువు నగరంలో జాస్తీగా నుంది. మదరాసు ప్రభుత్వంవారు తమరాష్ట్రంలో ఎక్కువగా ఉర్లగడ్డ పండినా, యితరరాష్ట్రాలన్నింటికి పంపుచున్నా బొంబాయికి మాత్రం ఎగుమతులు నిషేధించినందున యీ కరువు ఏర్పడింది. బొంబాయి ప్రభుత్వంవారు శ్రద్ధ తీసుకొని వెంటనే మదరాసు ప్రభుత్వాన్ని కోరి సరకు తెప్పించాలని సేఠు ఇస్మేలు మహమ్మదుగారు, (బొంబాయి ఉర్లగడ్డ కమిషను ఏజెంటుల సంఘాధ్యక్షులు) ప్రకటించిరి.

రాష్ట్రంలో ఆరోగ్యం

మద్రాసు, ఆగస్టు 16:—

31-7-43 తేదీతో అంతమయ్యే వారమునందు సున్నరాష్ట్రంలో కలరావలన 4100, స్ఫోటకంవలన 99, ప్లేగువలన 42 మంది పోయిరి. కలరా 21 జిల్లాలలో ఉండెను. మలబారులో ఎక్కువ తీవ్రంగా నుండెను. చిత్తూరు, ఉత్తర ఆర్కాడు తూ. గోదావరి జిల్లాలలో గతవారంకన్న హెచ్చెను. విశాఖ, బళ్లారి కోయంబత్తూరు జిల్లాలలో తగ్గెను.

స్ఫోటకం తిరుచునాపల్లి, నీలగిరి, మదరాసులలో తప్ప యితర జిల్లాలలో కొద్దిగా నుండెను. సేలం, కోయంబతూరులలో నుండెను.

ఆహారసమస్యలో లోపం కేంద్రప్రభుత్వం వారిదే

సర్ విలియం రాబర్ట్సుగారి ఆక్షేపణ

సిమ్లా, ఆగస్టు 13:—

పంజాబు రాష్ట్రంలో యిదివరకు సివిలు సప్లయిల డైరెక్టరుగ నున్నయుండి యిటీవలనే ఆపదవిని వదలివేసినట్టి అసెంబ్లీ సభ్యుడు సర్ విలియం రాబర్ట్సుగారు విలేఖరులతో ఈ లాగు చెప్పారు. భారతశాసనసభలో ఆహారపదార్థములను గురించి జరిగిన చర్చలో కొన్ని లక్షణాలు నిరాశను కలిగించదగినవిగా వున్నాయి. ఆహారసభ్యుడు పంజాబురాష్ట్రంమీద నిందమోపాడు. రాకపోకలసభ్యుడు రాకపోకల సౌకర్యాలలోగల యిబ్బందులను గురించి ఏమిన్నీ చెప్పనేలేదు. ఆహార సమస్యలో ముఖ్యమైనలోపం యిప్పుడుకూడా సెంటరులోనేవుంది. చాలాకాలం క్రిందటనే సెంట్రలు గవర్నమెంటువారు ఆహారసమస్యను సరిగా నిర్ణయించి యుండవలసింది. వారలాగు చెయ్యలేదు.

పంజాబురాష్ట్రంవారు ఆహారపదార్థాలను విస్తారంగా దాచివుంచుచున్నారు. వీటిని ఎక్కువ ధరలకు అమ్ముచున్నారు. అని వారిమీద మోపబడిన నిందలు పూర్తిగ నిరాధారమైనవే అని సర్ రాబర్ట్సుగారు నిష్కర్షగా చెప్పారు. పంజాబునుంచి ఆహారపదార్థాలలోటుగావున్న రాష్ట్రాలకు పంపబడే నిమిత్తం ఇప్పుడు 150 వేలటన్నుల ఆహారధాన్యాలసిద్ధంగావున్నాయి. వీటిలో 100 వేల టన్నులగోధుమలు. తక్కిన 50 వేల టన్నులలోను బియ్యము మున్నగు యితర ఆహారధాన్యాలున్ను కలసివున్నాయి. ఈ విషయము నంతను యిండియా ప్రభుత్వంవారికి పూర్తిగా యిదివరకే తెలియజేశారు. పంజాబునుంచి ప్రతిరోజునా 240 వాగనులలో ఆహారధాన్యాలను యితర రాష్ట్రాలకు పంపించడంలో ఏవిధమైన కష్టమూ లేదు ఇప్పుడు దామోదరు లోజుకు 120 వాగనులు మాత్రమే పంజాబునుంచి యితర రాష్ట్రాలకు వెళుతున్నాయి. కావలసినన్ని వాగనులు లభించనన్న విషయమును ప్రభుత్వంవారు సకాలంలోనే తెలుసుకొనివున్నారు. పంజాబువారు ధాన్యాలను హెచ్చుధరలకు అమ్ముతున్నారన్న నిందకూడా నిరాధారమే. ఇండియా దొరతనంవారు చేసిన ప్రకటనలో గోధుమల ధర బస్తాకు 28 రూపాయలు అవుతుంది. పంజాబువారు చిరుగుకు రు. 12-8-0 వంతున యిప్పటి తరకున్ను గోధుమలను కలకత్తా నగరంలో కప్పగింత చేస్తున్నారు అని సర్ రాబర్ట్సుగారు చెప్పారు.

దేశరక్షణసేనల కోసం తాము పంపిస్తామని వాగ్దానముచేసిన బియ్యముతోపాటు మరి 10000 టన్నులను వెంటనే ఆహారపదార్థాల లోటుగల రాష్ట్రాలకు పంపడానికి యిప్పుడు పంజాబు దొరతనమువారు రంగీకరించారని తెలిసింది.

ఆహారపదార్థాలను సప్లయిచేసే బాధ్యత వంతను పూర్తిగా యిండియా ప్రభుత్వమువారే వహించవలెనని పంజాబుప్రభుత్వంవారు మొదటనుంచిన్నీకూడా అభిప్రాయపడుతున్నట్లు అధికారులద్వారా తెలిసింది.

ఇప్పుడుకూడా దేశంలో ఆహారసమస్య మిక్కిలి ప్రమాదకరంగానేవుంది. గనుక పంజాబులో ఆహారపదార్థాల వుత్పత్తివిషయంలో వ్యవసాయదారులందరున్ను నిరంతరమూ సర్వశక్తులను వినియోగించడం ముఖ్యకర్తవ్యమని పంజాబు ప్రభుత్వంవారు నిమ్నర్షగా తెలియజేస్తున్నారు. హెచ్చుసంటల కార్యక్రమం 1942 లో పంజాబులో ప్రారంభమయింది. 1943 సంవత్సరంలో సాగుబడి మిక్కిలి అధికంగా జరిగింది, అని ప్రభుత్వంవారు ప్రకటించారు

బహాదరు యారుజంగు గారి బహిష్కరణ

కాశ్మీరుసంస్థానం ఉత్తరువు

శ్రీనగరు, ఆగస్టు 14:—

దక్కను హైదరాబాదు సంస్థానంనుంచి కాశ్మీరులో శ్రీనగరువచ్చిన నవాబు బహాదరు యారుజంగుగారిని కాశ్మీరు సంస్థానమునుంచి బహిష్కరిస్తూ శ్రీనగరు జిల్లా మేజస్ట్రేటు జమ్ము కాశ్మీరు రక్షణచట్టం 24 వ నిబంధనక్రింద ఉత్తరువు చేశాడు. నవాబు బహాదరుగారిని కాశ్మీరు పోలీసువారు సంస్థానం పరిహద్దుల వెలుపలకు తీసుకొనిపోయారు.

నవాబుబహాదరుగారు అఖిలభారత సంస్థానాల ముస్లిములకు అధ్యక్షుడు. నిన్న శ్రీనగరులో ముస్లిముల వార్షికసభ జరిగింది. నవాబు బహాదరుగారిని అధికారులు బహిష్కరించారన్నవార్త తెలియగానే సభను వరమించారు.

దత్తమండలాల కరువు

జూలైలో ప్రభుత్వ సహాయము

మదరాసు, ఆగస్టు 16:—

ప్రభుత్వమువారు యిట్లు ప్రకటించుచున్నారు:—

బళ్లారి అనంతపూరు కర్నూలుజిల్లాలలో కొన్ని భాగాలందు కరవు జూలయిలో గూడ తీవ్రముగా నుండెను. జూలయి బళ్లారి, కర్నూలులందు కొద్దిగవాన పడినన, అది వ్యవసాయపు పనులకు చాలలేదు.

బళ్లారిజిల్లాలో 30, అనంతపూరు జిల్లాలో 20, కర్నూలు జిల్లాలో 7 సహాయ కేంద్రాలు జూలయిలో నిర్వహింపబడినవి. సగటున 1,52,794 పనివారు 42,058 మందివారితో శ్రీతులు ప్రతిదినం బళ్లారిజిల్లాలోను, 69,511 పనివారు, 22,764 ఆశ్రితులు అనంతపురంజిల్లాలోను, 28,241 పనివారు, 7234 ఆశ్రితులు కర్నూలుజిల్లాలోను ఈకేంద్రాలనుండి సహాయం పొందిరి. 1943 జూలయి మాసంలో గట్టడాలకు రూ 25,32,801 మంజూరు చేయబడింది. ఇదిగాక కొన్ని తావులందు పనివారికి వస్తుమూలంలో హులి యివ్వబడెను. ఈ కేంద్రాలలో పేద పనివారికి వస్త్రాలకు రు 50000 ఖర్చుచేయవలెనని రిలీఫ్ బోర్డువారు ఉత్తరువుచేసిరి.

శ్రీ పార్థసారథిస్వామివారి జ్యేష్ఠాక్షేత్రోత్సవములు 16, 17 తేదీలందు జరుగును.

రాకపోకలు

గవర్నరు సలహాదార్లు డి. ఎఫ్. స్ట్రాత్, టి. ఆస్టిన్ గార్లు గవర్నరు ఆస్టెంటు ప్రైవేటు సెక్రటరీ ఇ. అల్లాండిస్ గారు ఉదకమండలం నుండి నేడుదయమున చెన్నపురికి తిరిగి వచ్చిరి.

తె॥ కా॥ జి. యస్. గిల్ గారు కారాగృహముల ఇన్ స్పెక్టరు జనరలు బళ్లారి నుండి నేడుదయమున చెన్నపురికివచ్చిరి.

ఉద్యోగుల మార్పులు

డా॥ టి. ఆర్. రంగసామిగారు అనంతపురంజిల్లా ఆరోగ్యశాఖాధికారి కంపోస్టు మెన్యూరు హెల్తు ఆఫీసరుగ మార్చబడిరి. వారిస్థానే డా॥ ఎ. రామయ్యరుగారు నియమింపబడిరి.

రావుసాహేబు డి. క్రిష్ణదాసుపిళ్ళగారు, డిప్టీ పోలీసు సూపర్నెంటు, మదరాసు నగరం పోలీసు ట్రాన్స్ పోర్టు ఆఫీసరుగ నియమింపబడిరి.

స్థానికసంస్థలలో వైద్యోద్యోగులు

స్థానికసంస్థ లన్నింటియందు వైద్యోద్యోగుల ఖాళీలయందు శాశ్వతులుగా యీడ్చికుక తరగతులలోనివారిని నియమించుచుండవలెనని ప్రభుత్వంవారు కోరిరి. (1) అదివరకు సర్వీసుచేసి పింఛను పొందిన వైద్యులు (2) 45 సం॥లు మించిన వైద్యులు. (3) మిలిటరీ ఉద్యోగాలకు పనికిరాని వైద్యులు వైద్యులు పురుషులు స్థానే వీలయినంతవరకు స్త్రీ వైద్యులను గూడ నియమించమని కోరిరి.

కుద్రాసు హైకోర్టు :

గుంతకల్ గుడ్సు ట్రెయిన్ కేసు

ముద్దాయికి జామీను

మదరాసు, ఆగస్టు 16:—

అనంతపురం స్పెషలు జడ్జిచే భా. ద. సి. క్రింద 5 ఏండ్లు శిక్షకు రూ 1,000 జరిమానాను విధించబడిన కమ్మ చిలిలు సుబ్బన్న అను నతనికి మద్రాసు హైకోర్టులో నేడు న్యా॥ మాకెన్, న్యా॥ హబీబుద్దీన్ గారలు జామీనుకు అంగీకరించిరి. గత ఆగస్టు 15 వ తేదీన అర్ధరాత్రి 16 ముద్దాయిఅయిన సుబ్బన్న, మరి 15 గురు కలసి ఆక్రమసంఘంగా ఏర్పడి గుంతకల్, హుబ్లీలైనుపై 232/1 మైలువద్ద రైలుపట్టాలు ఎత్తివేయుటవల్ల ఒక గుడ్సుట్రెయినులైను నుండి తొలగిననియు, ముద్దాయివద్ద విధ్వంసకవర్యలకు అనువగు పరంజామా పట్టుపడెననియు ప్రాసిక్యూషను వారి కథనము. విచారణానంతరం అనంతపురం స్పెషలు జడ్జి 16 వ ముద్దాయిని నేరస్థునిగ ఎంచి పైన తెలిపిన విధమున శిక్షించి, మిగిలిన 15 గురిని నేరము చేయలేదని విడిచిపుచ్చెను. దానిపై ముద్దాయి దరఖాస్తుపై న్యాయమూర్తులు జామీనుకు అంగీకరించిరి. పబ్లిక్ ప్రాసిక్యూటరు జామీనును ఎదిర్చెను. శ్రీ వి. వి. చౌదరిగారు దరఖాస్తుదారు తరఫు వాదించిరి.

క్రొత్త అడ్వొకేట్లు

ప్రధానన్యాయమూర్తి, న్యా॥ లక్ష్మణరావు, న్యా॥ కృష్ణస్వామ్యయ్యంగారల ఎదుట నేడు క్రింకివారు మద్రాసు హైకోర్టు అడ్వొకేట్లుగ చేర్చుకొనబడిరి:— శ్రీ సి. సూర్యప్రకాశరావు, శ్రీ వి. భాస్కరరామమూర్తి, శ్రీ జి. ఆదినారాయణగారలు.

న్యా॥ సోమయ్యగారికి సెలవు:- మద్రాసుహైకోర్టు న్యాయమూర్తి శ్రీ సోమయ్యగారు రేపుమంగళవారంనుంచి 15 రోజులు సెలవుపై వెళ్లుచున్నారని తెలియుచున్నది.

క్షామనిధి

ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

మద్రాసు, ఆగస్టు 16:—

నేడు అందిన మొత్తములు

కైకలూరు బోర్డుహైస్కూలు ఉపాధ్యాయుల విరాళం శ్రీ ఉ. సుత్తురాజు గారిద్వారా	8 6 0
శ్రీ యలవర్తి నాయుడమ్మగారు, కూచిపూడి	5 0 0
శ్రీ చల్లా కృష్ణమూర్తి గారు మద్రాసు	1 0 0
శ్రీ పి. హనుమంతరావుగారు, గుంటూరు	1 0 0
శ్రీ ఏ. రామానుజంగారు	1 0 0
లోగడ వచ్చిన మొత్తం రు.	5,083-5-8
మొత్తం రు.	5,099-11-8

చైనా యుద్ధస్థితి

జపానువారు పెద్ద విమానయుద్ధానికి సిద్ధమౌతున్నారు

చుంకింగ్, ఆగస్టు 15:—

మధ్యచైనాలో జపానువారు ఉధృతముగా విమానయుద్ధము సాగించుటకు సిద్ధమగుచున్నారు. ఆక్రమిత హుపే రాష్ట్రంలో రక్షణగుహలను కొండల ప్రక్కగా నుండు స్థలములలో మందుగుండు పెట్టి సిద్ధపరచాలనెన్నో విమానమరమతు కర్మాగారములు తయారుగానుంచవలసినట్లును అధికారులు ఉత్తరువుచేయబడియున్నారని నమ్మకముగా యిక్కడ తెలియవచ్చెను. యాంగ్జీనది దక్షిణతీరమున హాంకోకు ఎదురుగా వూచాంగులో హాన్యాంగులోను యిప్పటికే సుమారు 20, లేక 30 రక్షణ గుహలు తయారై యున్నవి.

కడుపునొప్పికి గురిగాకుము

కడుపునొప్పిచే బాధపడుచున్న యెడల, అధిక పులుపుచే ఆ బాధ మిక్కుటమగు తరకు ఆలసింపక తక్షణమే నివారించుము. మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరును సేవించుడు

ఈ పౌడి కడుపునొప్పిని పోగొట్టి, అన్నాశయమందలి పులుపును, పుండును రూపుమాపును. ఇది నాలుగు విధములుగా పని చేయును. (1) ఎక్కువగా మన్న పులుపును హరించును (2) గాలిని, పిత్తమును పోగొట్టును. (3) మంటబెట్టెడి కడుపులోపలి పొరమును ఉపశమింపచేసి, పూర్తిగా కడుగుచేయును. (4) తీర్ణశక్తిని తగ్గించు విష బీజములను నిర్మూలించును. ఈ మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్ వైద్యశాస్త్ర నిపుణులచే ఆమోదించబడి పేరొందినది.

సీసాలలోను మరియు ప్రత్యేకముగా చుట్టియుంచబడిన మోతాదు పొట్లములు గల అట్టపెట్టెలలోను దొరకును.

హెచ్చరిక!

చౌకరకపు మందులను కొనకుము. ప్రతి ప్యాకెట్ మీద నుండు బ్రేడ్ మార్కు యున్ను, అలెక్సు సి. మెక్లీన్ సంతకమును గమనించుము.

PREPARED ACCORDING TO A SPECIALLY SELECTED FORMULA
MACLEAN Brand Stomach Powder
NONE IS GENUINE MACLEAN BRAND WITHOUT THIS SIGNATURE
Alex. C. Maclean

గనోరెక్స్ అన్ని వెగలకు అన్ని చోట్ల దొరకును.

COMMONWEALTH ASSURANCE CO., LTD.
FOR
PROTECTION
AND
PROMPT SETTLEMENT

ఆస్తులు రు. 38,83,029 లకు పైగా
జీవితఫండు ,, 31,67,000 లు పైగా
చురుకుగా పనిచేయువారికి కొన్ని ప్రాంతాలలో యింకా ఖాళీలు వున్నవి. వివరములకు
బ్రాంచి మేనేజరు,
పోస్టుబాక్సు 277, మద్రాసు.

మంచి తరుణం

గుడ్డ తునకలు

సిల్కు. మిక్సు 333. దీనిలో సటిన్, సూటుగుడ్డలు, దిల్లీ ప్యాన్సీ, అంకనాపట్టగైరాలు త్రోత్తడిజైనులు కలవు పొడవు 1¼ గజాలు మొదలు 10 గజాలవరకు నుండును. 100 పౌ॥ రు. 1200/- 50 పౌ॥ రు. 605/- 20 పౌ॥ రు. 248/- 10 పౌ॥ రు. 125

సుపీరియర్ మిక్సు 444. ఇందులో సూటుగుడ్డలు, చొక్కాగుడ్డలు, పాప్లినులు, చారలు చెక్కులు వగైరా సైజు 2 మొదలు 10 గజాల వరకు నుండును. 100 పౌ॥ రు. 500/- 50 పౌ॥ రు. 260/- 20 పౌ॥ రు. 105/- 10 పౌ॥ రు. 55.

కాటన్ మిక్సు 665. ఇందులో సూటుగుడ్డలు, చొక్కాగుడ్డలు, లాంగుక్లాత్తు, జాలి, నూలుజంపకాలు వగైరాలుండును పొడవు 2 మొదలు 10 గజాలవరకు నుండును. 200 పౌ॥ రు. 500/- 100 పౌ॥ రు. 260/- 50 పౌ॥ రు. 135/- 20 పౌ॥ రు. 55

ప్రేడ్ మిక్సు 777. ఇందులో జీన్, కాకి, చొక్కాగుడ్డలు, లాంగుక్లాత్తు, జాలి, నూలు జంపకాలు వగైరా లుండును. పొడవు 1 మొదలు 5 గజాలవరకు నుండును. 200 పౌ॥ రు. 450/- 100 పౌ॥ రు. 230/- 50 పౌ॥ రు. 120/- 20 పౌ॥ రు. 50.

మదా:—ప్రతి ఆర్డరుతోను 25% బరీదు అడ్వాన్సుగా పంపవలెను. మిగతా బాకీ వి. పి. లేక బ్యాంకు ద్వారా చెల్లింపవలెను. కేట్లన్నియు బోరాయి ఎఫ్. ఒ. ఎఫ్. ఆర్డర్లు సరకు పైకాలు బట్టియు, బజారు ధరల మార్పునను బట్టియు అంగీకరింపబడును.

VERMA BROTHERS
G. Bldg. Ambewadi, Girgaon,
BOMBAY 4.

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

వెడన

ఆగస్టు 12:— స్థానిక చేనేత పారిశ్రామికసంఘ ఆగ్రహైనింగు కమిటీ సమావేశము 10 తేదీ శ్రీ ఉప్పల లక్ష్మీనారాయణగారి అధ్యక్షతన జరిగెను. అధ్యక్షులుగ ఉమ్మడిశెట్ల మల్లయ్యగారు, ఉపాధ్యక్షులుగ కూర్మాకోటసుబ్బయ్యగారు, ప్రధాన కార్యదర్శిగ పిచ్చిక సాంబశివరావు, సహాయకార్యదర్శిగ వార్త రామలింగంగారు ఎన్నికోబడిరి.

పత్తికొండ

ఆగస్టు 13:— స్థానిక ఆహార కమిటీకి ప్రసిడెంటు గారుగ శ్రీ యం. రామసుబ్బయ్యగారును, సభ్యులగు శ్రీ వనం శంకరశర్మగారును రాజీనామాలు యిచ్చిరి. డిస్ట్రిక్ట్ ఇన్‌స్పెక్టర్ రాజరత్నంగారు ప్రసిడెంటుగాను, శ్రీ తోరణాల రత్నయ్య శ్రేష్ఠి సోడాపకురోద్దీన్ సాహేబుగారు మస్తాన్ సాహేబుగారు మెంబర్లుగా యెన్నికోబడిరి.

భీమవరము

ఆగస్టు 13:— ఈ ఉపచునాము ఈ పురములోని కొందరు గుర్రపు బండ్లవాండ్రు సుమారు 30 మంది వేయి రూపాయల వరకూ గుర్రముల మీద పందెములు వేసి పందెము కలుపుటకు సిద్ధముగా ఉండగా సబు ఇన్‌స్పెక్టరు శ్రీ బి. వీరాస్వామి నాయుడుగారు పందెమును ఆపుచేసి వారిని అందరను అరెస్టుచేసినారు. నేరమింగు ఆక్టు సె 4 (2) క్రింద సబు మేజిస్ట్రేటుగారి ఎదుట హాజరుపరచి కేసుపెట్టినారు.

రాజమహేంద్రవరము

ఆగస్టు 12:— కందుకూరి వీరేశలింగం పంతులుగారి ధర్మపత్నియగు శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మమ్మగారి వర్ధంతి నిన్న సాయంకాలము వీరేశలింగ ఉన్నతి పాఠశాలలో జరుపబడెను.

ఈ సభకు శ్రీ జయంతి గంగన్నగారు అధ్యక్షతవహించిరి. శ్రీయుతులగు రాయసం వెంకటశివుడు తెలికిచర్ల సూర్యప్రకాశం అడవికంకరరావుగార్లు శ్రీమతి రాయసం రత్నమ్మగారు సభలో ఉపన్యసించిరి.

పాలకొల్లు స్టేషనుకు నిప్పంటించిన కేసు

ముద్దాయిలను సెషన్సుకు కమిట్ చేయబడిరి

(మా విలేఖరులవద్దనుండి)

నర్సాపురం, ఆగస్టు 11:— 17-8-42 తేదీని పాలకొల్లు రైల్వేస్టేషను తగులబెట్టిన సందర్భమున 1. తాటంశెట్టి నరసింహశర్మ, 2. తాడి సింహాచలం, 3. పప్పర్తి వెంకట్రాజు, 4. పిల్లా బుల్లెయ్య, 5. పత్తి కృష్ణారావు, 6. రాజా సూర్యనారాయణగార్లపైన 19-9-42 తారీకున నర్సాపురం జాయింటు మేజిస్ట్రేటువద్ద డిఫెన్సు ఆఫ్ యిండియా ఆక్టు 35 (4) ప్రకారం పాలకొల్లు సబ్ యిన్‌స్పెక్టరుగారు కేసు దాఖలుచేసిరి. జాయింటు మేజిస్ట్రేటుగారి వద్ద విచారణ జరుగుచుండగా కొప్పూరు ఆర్డినెన్సు మాజిస్ట్రేటుగారివద్దకు ట్రాన్సఫరు చేయబడెను.

ఫెడరల్‌కోర్టు తీర్పువల్ల ఈ కేసు మరల నర్సాపురం సబ్ మేజిస్ట్రేటుగారివద్ద పునర్విచారణ యీ నెల 8 వ తేదీనుంచి జరుగుచుండెను.

చార్జిషీటు వివరాలు

16-8-43 వ తేదీన మహాదేవ దేశాయిగారు చనిపోయినట్లు రేడియోద్వారా తెలియగానే 17-8-42 పాలకొల్లులో హర్తాలు జరిగెను. పందలాది జనంతో వూరేగింపు ఉత్సవము జరిగెను. మునిసిపల్ హైస్కూలుప్రక్కన దాట్ల సీతారామరాజుగారు అఖిలభారత కాంగ్రెసు సంఘమువారి తీర్మానమును అమలు జరుపవలసినదిగా ఉద్రేకపూరితమైన వుపన్యాసమునిచ్చిరి. అందుపైన బడిపిల్లలు, యూకజనం, తుంటరులతో కూడిన సమూహంతో కాంగ్రెసువారు బయలుదేరి పోస్టాఫీసువద్దనున్న టెలిగ్రాఫుతీగలు తెంపి తెరుపరి రైల్వేస్టేషనుకు వెళ్లి నిప్పంటించిరి. అని ప్రాసిక్యూషనువారి కథనము.

1 వ ముద్దాయి బలవంతముగా గునపముతో స్టోరుగది పగులగొట్టి కిరసనాయిలు డబ్బాలు తీసుకొని బద్దలుకొట్టి స్టేషనుకు నిప్పంటించిరి. 2, 6 ముద్దాయిలు రికార్డులు రైల్వే సామానులు తగులబెట్టిరి. అని చార్జిషీటులో ఆరోపింపబడెను.

ముద్దాయిలు తాము నిర్దోషులని చెప్పిరి. సబ్ మేజిస్ట్రేటుగారు కేసువిచారించి నిన్నటి రోజున ముద్దాయిలను సెషన్సుకు కమిట్ చేసిరి.

ప్రాసిక్యూషను తరపున అడిషనలు అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు రావుసాహెబు యర్రమిల్లి నారాయణమూర్తిగారున్నూ ముద్దాయిలతరపు శ్రీపాద సుబ్రహ్మణ్యం పెడిమర్రి రామబ్రహ్మంగార్లు వాదించిరి.

భీమవరంలో అగ్నిప్రమాదం

భీమవరం, ఆగస్టు 13:—

భీమవరం నడిబజారులో అసాధారణమయిన అగ్నిప్రమాదము సంభవించినది కిరాణాకొట్టు, కిళ్లీకొట్టు, కాఫీహోటలు వగైరా పరశురామప్రతి అయినవి. రాత్రి గస్తీతిరుగుచున్న సివిల్ గార్డులు కొందరు మంటను కనిపెట్టి సబ్‌యిన్‌స్పెక్టరుగారైన శ్రీ బి. వీరాస్వామినాయుడుగారికి తెలుపగా, వారు తక్షణం రెజ్యూపార్టీతో, సదరు సరకులకును పడలి, చోరు లెవరూ అపటి పాపులలోని సామానులు దొంగిలించకుండ కాపలా పెట్టించిరి. నష్టము మొత్తము సుమారు పదివేలరూపాయలుండునని తలంచబడుచున్నది.

హైదరాబాదులో తులసీ జయంతి

హైదరాబాదు, ఆగస్టు 12:— ప్రసిద్ధ హిందీకవీశ్వరుడగు గోస్వామి తులసీదాసజయంతి రాజా ప్రతాపగిరి రోడ్డులో శ్రీలక్ష్మీనివాసగిరివాలా గారి అధ్యక్షతన 8 వ తేదీ సాయంత్రము జయప్రదముగా జరిగినది. పండిత్యాచార్యులగు శ్రీ పండిత భీమ్మదేవుగారు సంగీతసాహిత్యములను గురించి ఉపన్యసించిరి. శ్రీ వసంతరావు ఇంజినీరింగ్ కళాశాల గీతములు పాడిరి. హైదరాబాదు హిందీ ప్రచార సభ పక్షమున జరుగిన పరీక్షలలో నెగ్గిన వారికి ప్రమాణపత్రములు బహూకరించుట కూడ సంగరబడినవి. 'అజీజ్ ఖాంసీ' (వింతదర్శ) అను ప్రహసన మాడబడినది.

కర్నూలులో స్టాండర్డు గుడ్డ ఆక్షన్

కర్నూలు, ఆగస్టు 12:—

కర్నూలులో స్టాండర్డుగుడ్డలను విక్రయించుటకు ఉప్పు పెద్ద వాగప్ప మరియు కూలోల్ సేల్ స్టోర్సు కోఆపరేటివ్ స్టోర్సు వారు ప్రభుత్వమువారు యేర్పాటు చేసినవగుచు, అవి నిన్నటిదినమునండి పనిచేయుట ప్రారంభించినది. రెండుడిపోజకలను నిన్నటి దినం రూ 700/-లు పరకును విక్రయించినట్లు తెలియుచున్నది.

తాడంకి

ఆగస్టు 12:— తాడంకి హైస్కూలులో జాతీయ విద్యార్థి సంఘమునకు కార్యదర్శిగ కోనేరు లోకేశ్వరరావు, సహాయ కార్యదర్శిగ యం. వి. యస్. పూర్ణచంద్రరావుగార్లు ఎన్నికోబడిరి.

రాయలసీమ కౌమునిధి

గుంటూరు నెల్లూరుజిల్లాల వసూళ్లు వివరాలు

శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు (కౌమునిధి కోశాధికారి) గుంటూరు నెల్లూరు జిల్లాల వసూళ్లు గురించి ఈ క్రింది వివరాలు తెలుపుచున్నారు:—

గుంటూరు

అరవపల్లి వెంకటరావుగారు 500	
పౌరులు	రు. 870
న్యాయవాది సంఘంవారు తమ అధ్యక్షునిద్వారా	రు. 180
క్లబ్బు, తెల్లాకుల జాలయ్య, గార్లు విద్యార్థులు, కంచెర్ల సోదరులు చెరి 116	రు. 464
మహిళాసంఘంవారు శ్రీమతి సావిత్రిదేవిగారి ద్వారా	65
బోలిసెట్టి గోపాలరావు గారు	రు. 60
వీరి ద్వారా బట్టబమ్మకం బాబత్తు	రు. 60
చిల్లర వసూళ్లు రు. 78-15-7,	
39-0-0	రు. 112-15-7
దేశభక్త కొండ వెంకటప్పయ్యపంతులు, తెలిసెట్టి గోపాలరావుగార్లు చెరి రు. 50	రు. 100-0-0
పి. మృత్యుంజయంగారు	40-0-0
గుంటూరు కొత్తపేట యువకసంఘం	రు. 30-0-0
బాలా త్రిపురసుందరి రైసు మిల్లు, ఎ. కే. ఎస్. నరసింహం గార్లు చెరి 25	రు. 50-0-0
అరండలపేట యువక సంఘం	27-0-0
బ్రాడీపేట, కొత్తపేట విద్యార్థిసంఘాలు కలిసి	16-14-7
ఎస్. వెంకటసుబ్రహ్మణ్యంగారు	11-0-0
ఎం. వెంకటరంగయ్య, ఘంటా శేషయ్య, శ్రీనివాసరావు, ఉప్పాడ కృష్ణప్రసాదు, రైతు సంఘం, మోనో ఆయాక్టరు డి. వి. ఎల్. నరసింహారావు, హిందూకాలేజీ విద్యార్థులు చెరి 10	రు. 70-0-0
నేమవలు స్టూడెంట్సు సంఘం	రు. 7-2-7
కమ్యూనిస్టుపార్టీ, స్కావెంజరుల సంఘం, రిక్షా [illegible], ఒంగోలు [illegible] కొండ అనాథ విద్యాలయం, టాగూరు లాజ్జి, హిందూకాలేజీ ఉపాధ్యాయులు, విశ్వబ్రాహ్మణవిద్యార్థులు	40-0-0
ఇండియాలాజ్జి	8-0-8
కరు మునిపర్వతోసహా	0-8-0
పి. రంగనాయకులు, మాజేటి పూర్ణానందం, దాసరి సూర్యనారాయణ, ఆర్. వి. సర్వేశ్వరరావు, జి. హనుమంతరావు, ఎన్. సుబ్రహ్మణ్యం, ఏ. మంగునూతనరావు, కే. ఎల్. నరసయ్య, కే. సూర్యప్రకాశరావు, జి. వంకటేశ్వరరావుగార్లు చెరి-5/-	50-0-0
బ్రిటిషు టుబాకో కంపెనీ	1-0-0
ముత్తలు.	2514-6-9

తెనాలి

పౌరులు	239-2-0
తాలూకాకైకలుసంఘం	163-12-0
ఎ. రంగయ్యగారు	116-0-0
మహమ్మదు యిస్మాయిలు, వేల్పుల గంగయ్యగార్లు కలసి	116-0-0
వానిరెడ్డి శివలింగ ప్రసాదుగారు	100-0-0
దేవేంద్రపాడు గ్రామస్తులు	100-0-0
అనంతపురం కాంగ్రెసు	50-0-0
నుంచూరి పెద వెంకయ్యగారు	40-0-0
ఇనపకర్తకులసంఘం	47-0-0
సుమ్ముల రామయ్యగారు	58-0-0
చిల్లర వసూళ్లు	38-0-0
హాలులో వసూళ్లు	36-11-5 / 14-13-0
పంజాబీ విద్యాసాగరు	1-0-0
పి. వెంకటరత్నం, నీలం రాఘవయ్య, కెప్టను వెంకటరాయుడు, ఎం. భీమరాజు, మాదేటి నరసింహం, నలజెర్ల సుబ్బారావుగార్లు చెరి 25	
ముత్తం.	150-0-0
అద్దేపల్లి వెంకటరాజు, (పుష్పుల దండు) ఆర్. సూర్యనారాయణ, జంపాల సుబ్బయ్యగార్లు చెరి 20	60-0-0
తాలూకా హైస్కూలు	18-1-7
పి. విశ్వనాథరావు, బి. సత్యనారాయణ, రావుసాహెబు, వి. రామచంద్రరావుగార్లు చెరి 15	
ముత్తం.	45-0-0

ఆర్యవైశ్యకవి పండిత పరిషత్తు

గుడివాడలో సమావేశము

గుడివాడ, ఆగస్టు 13:— ఈ సమావేశము గుడివాడ పట్టణమున 12 వ తేదీ జరిగెను. పలుప్రదేశములనుండి కవిపండితులు వైశ్యప్రముఖులు విచ్చేసిరి. ఈపరిషత్తునకు 'హాసిని' సంపాదకులగు జమిలి సమ్మాబ్బాయిగారు అధ్యక్షతవహించిరి. శతావధాని శ్రీ దోనూ వేంకటస్వామినాయుడుగారు సభాప్రారంభము గావించిరి. సాహిత్యవిద్యాప్రవీణ, విద్వాన్ మెడతాటి నరసింహంగుప్తగారు, దానేపల్లి రామబ్రహ్మయ్యలుగారు, కొప్పురావూరి సత్యనారాయణగారు, విద్వాన్ (విద్యార్థి) సర్వయ్యరాజుగుప్తగారు ఉపన్యసించిరి. శ్రీ 'కుమారకవి' బొలిసెట్టి సత్యనారాయణరావుగారు 'కవికేసరి' అద్దేపల్లి సత్యనారాయణగారు అధ్యక్షులవారు తమకావ్యరచనలను చదివిరి.

కాళీ విశ్వనాథంగారు (పూలమాలలు)	12-0-0
హరిజనకాలనీవారు శ్రీమతి తాయారమ్మగారి ద్వారా	11-6-10
మొత్తం	రు. 1531-14-10

నత్తేనపల్లి

గ్రామస్తులు	200-0-0

బాపట్ల

పౌరులు	320-0-0
మ్యూచుయలు భీమా కంపెనీ	116-0-0
ఉప్పులూరు వీరన్నపాలెం గ్రామస్తులు	100 0-0
హాలులో	50-6-7
శ్రీనరసింహ రైసుమిల్లువారు	25-0-0
ఏ. రంగనాయకులుగారు	25-0-0
విద్యార్థులు, కొంతారావు నాయుడు, చెలగలపూడికృష్ణమూర్తి, పిసపాటి సుబ్రహ్మణ్యంగార్లు చెరి 10	40-0-0
బి. సుబ్బారావు, ఏ. వి. సెలమయ్య, శివనారాయణ, నేతి కృష్ణమూర్తి, చుండూరు రాఘవయ్యగార్లు చెరి 5	25-0-0
మొత్తం	701-6-7

చీరాల

పౌరులు	రూ. 369-0-0
హాలులో	రూ. 50-2-4
విద్యార్థులు	రూ. 35-2-0
నేతపనివారి సంఘం, బి. నాగభూషణం, కాశింపేనగార్లు చెరి	రూ. 25 రూ. 75-0-0
ఏ. కోటయ్య, ఆర్. వెంకటస్వామి, వ్యాయామ సంఘం, బి. జాలిరెడ్డి, పి. వెంకటసుబ్బయ్య, ఎం. సుబ్బారాయుడుగార్లు చెరి	రూ. 5 రూ. 30-0-0
మొత్తం	రూ. 559-4-4
గుంటూరులో దరిమిలా	రూ. 10-8-0

నెల్లూరుజిల్లా

నెల్లూరు

నెల్లూరు పౌరులు	రూ. 592-0-0

గూడూరు

స్త్రీలు ఉన్నతపాఠశాల	116 0.0
భారతి మహిళా సంఘం గూడూరి శాఖవారు శ్రీమతి పి మహాలక్ష్మమ్మగారి ద్వారా	రూ. 50-0-0
	రూ. 116-0-0

సూళూరుపేట

పి. సి. రాఘవులుశ్రేష్ఠిగారు వర్తకులు	రూ. 165-0-0
పండిగాము	175-0-0

ఆంధ్రమహాసభ కార్యాలయమునకు పంపబడిన మొత్తములు

రాజమహేంద్రవరము, ఆగస్టు 9:— ఆంధ్రమహాసభ కార్యదర్శిగారు యిలసీమ కౌమునిధి కోశాధికారికి 7-8-43 తేదీ వరకు మనియార్డరులద్వారా పంపిన మొత్తం రు 134-4-0 కు వివరములు:—

నూడిపీడు ప్రైలర్సు ఎసోసియేషను	25-0-0
నిడదవోలు డా॥ వి. రామదాసుగారు యం. ఏ, బి. యస్. ఎల్. ఎఫ్. హాస్పిటలు	16-0-0
మచిలీపట్నం, లేళ్లనూళ్ల రామచంద్రరావుగారు, యం. ఏ., బి. యల్. వకీలు	రు. 75-4-0
కొండెపర్రు, రావుసాహెబు జి. జోగిరాజుగారు (రిటైర్డు) అసిస్టెంటు డైరెక్టరు ఆఫ్ అగ్రికల్చరల్	రు. 10-0-0
మువ్వపేరు డాక్టరు గోపరాజు సత్యనారాయణమూర్తిగారు (హోమియో)	5-0-0

అందంగా ముస్తాబైన వారికి
నాజూకైన గడియారాలు!

మంచి దుస్తులు ధరించిన మీదట, వాటికి అందమైన, "జన్‌టిల్" టేబు గడియారం సరిగా వుంటుంది. అది రెండురకాలు. అందమైన ఇంజన్-టరస్తు బ్యాకు గలది. "ఎ" రకం— ఎడమవైపున చూపినమూడిరి "బి" రకము కుడివైపున చూపినమూడిరి. "జన్‌టిల్" నమూనాయైన గడియారం, పూర్తిగా జాయలు అమర్చబడినది. నికిల్ క్రోమియం ప్లేటుడ్ వన్నెతో అందులకల అందమైనదేగాక. యీ రకం గడియారాలలో. యిది డబ్బుకుతగిన గడియారం.



WEST END WATCH Co
BOMBAY CALCUTTA

మాకు జయము మీకు నయము

దాదాపు ఏడాదిగ యోచించుచుంటిమి "స్వామీస్ సీతమలామా" మీకు అందుబాటులో లేకుండ జేయవలసి వచ్చుచేమో యని ?!—

తత్ ఫలితముగ ఇప్పుడు సుప్రసిద్ధ "సీతమలామాను" పేపర్ల డబ్బీలలో నింపి పరఫరా చేయుచుంటిమి. ఇందువలన "సీతమలామా" యొక్క గుణము ద్విగుణీకృతమై దివ్యమైన ఫలితము లొసంగుచున్నది. క్రిమిసంహారక శక్తికల్గిన పేన యొక్క శక్తులు "సీతమలామా" యొక్క శక్తులతో మిళితమైన హేతువుచేత అట్టి సదవకాశము కల్గినది. కనుకనే మాకు జయము, మీకు నయము, తథ్యము:—

"స్వామీస్ సీతమలామా"

కాల్చులు, నరకులు, నొప్పులు, చర్మవ్యాధులకు సంజీవి
ఆసేతు హిమాచలం వ్యాప్తమై వాడబడుచున్నది.

అశ్విన్ కుమార్ ఫార్మసీ - నర్సాపురం.

ఆరోగ్యంగా వున్న పిల్లలే
సుఖప్రదంగా జీవించగలరు

మీ బిడ్డ తన జీవితంలో సుఖంగా వుండటానికి మంచి ఆరోగ్యంగా వుండాలి. అతను, నీరసంగాను, కృశించి వుంటే, నేటినుంచే అతనికి వాటర్‌బరీస్ కాంపౌండు యివ్వండి. అతను త్వరలో, చలాకీగాను, బలిష్ఠంగాను, దృఢంగాను వుంటాడు.

వాటర్‌బరీస్ కాంపౌండు నిస్సందేహిన బలవర్ధక ఔషధము. ఆకలిని నిగ్రహశక్తిని వృద్ధిచేసి, అశక్తతను పోగొట్టి, చేతనత్వమును వృద్ధిచేస్తుంది.

అది రుచిగా వుండడంచేత పిల్లలకు చాల యిష్టంగా వుంటుంది.

రెండుసైజులలో. కొనుకు
8 ఔన్సులు, 16 ఔన్సుల సీసాలు

దేహదార్ఢ్యము కాపాడుటకు
వాటర్‌బరీస్ కాంపౌండు
ఎడుపుని దగ్గులకు, పైత్యాలకు.

★ జీవిత భీమాకు ★
బాంబే మ్యూచుయల్
లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.
బాంబే మ్యూచుయల్ బిల్డింగు
హార్నబి రోడ్. బొంబాయి
ఇండియాలో పురాతన భీమా సంస్థ
చీఫ్ యేజంట్లు: ఎన్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు,
బాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్., సేలం.

"డాక్టర్ మహాంబ్స్ నైట్ పిల్సు" నుపయోగించి
నిజమైన దాంపత్య సౌఖ్యమును చవిచూడండి.

యౌవనంలో మీరు తప్పుత్రోవలలో పడి మీ శక్తిని గోల్పోయినట్లయితే, "డాక్టర్ మహాంబ్స్ నైట్ పిల్సు" నుపయోగించి మీ రాశక్తిని తిరిగి పొందవచ్చును. సందేహం లేదు. ఫలితములకు గ్యారంటీ పీటిని మీరు క్రమంగా సేవిస్తే మీ శరీర తత్వంలో అద్భుతమైన మార్పు కలుగుతుంది. మీ శరీరమునకు తిరిగి యౌవనం వచ్చి, ఒక నూతన శక్తితో తేజరిల్లుతారు. నిద్రలేమి, స్వప్నస్ఖలనం, నరాల దౌర్బల్యం, మూత్రజాడ్యం, జ్ఞాపకశక్తి నష్టం మొదలైన రోగాలకు "డాక్టర్ మహాంబ్స్ నైట్ పిల్సు" నమ్మకమైన మందు. ఒక పెట్టెలో మంచి శక్తివంతములైన పది మోతాదులుంటాయి. రోగములను పూర్తిగా కుదర్చడానికి అవి చాలును. నేడు "డాక్టర్ మహాంబ్స్ నైట్ పిల్సు"ను ఉపయోగించండి; రోజురోజుకు మీ దాంపత్య సౌఖ్యమెటు అభివృద్ధి అవుతుందో చూడగలరు. వెల రు. 10/- తపాలాఖర్చు ప్రత్యేకము. నెం. 1.

ఏజంట్లు: అప్పా అండ్ కంపెనీ, 286, చైనాబజారు రోడ్డు, మద్రాసు.

లోటస్

చిరకాలపు గనోరియాను గూడ రూపుమాపుటలో అద్వితీయమైనది

ఇండియాలో అంతటను సుప్రసిద్ధవైద్యులచే వాడబడి, యోగ్యతాపత్రములు బడసినది. ఆహారనిర్బంధన లేమియు లేవు. వెల ఒక్క బుడ్డి రు. 5 పోస్టేజి వేరు. 5 (2-79)

PADAM CHEMICAL WORKS,
44, Gandhi Square, Lahore.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, సార్తు బీచిరోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురశువాకం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొందిన మూలధనము రు. ఒకకోటి
యిస్యూచేయబడి చందా వేయ
బడిన మూలధనము రు. 60,00,000
చెల్లించిన మూలధనము
(30-6-48) రు. 27,57,336
రిజర్వు వగైరా ఫండులు రు. 28,01,800
మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/- ల నుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవ మీద వడ్డీ సాలుకు 2½% చొ॥ న యివ్వబడును.

ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

ఓంపోసా
క్రొత్త రక్తమును ధాతువును పురుషత్వమును యౌవ్వనమును కూడగు
టానిక్

డిస్ట్రిబ్యూటర్లు:
ఇ. సి. ఎం. పో. బా. 250, మద్రాసు.
తెనాలికి ఏజంట్లు:— ది మెడికల్ స్టోర్స్.

సంపాదక లేఖ :

సంస్కృతంపై గుంటూరు బోర్డు స్పెషలు ఆఫీసరు దాడి

ఆంధ్రపత్రికా సంపాదకులకు

ఆర్యా! గుంటూరు జిల్లాబోర్డు స్కూళ్లలో పూటలోమాత్రమే సంస్కృతము తీసివేయబడవచ్చునని ప్రభుత్వమువారు ఉత్తరువు లిచ్చినట్లు మీరు ప్రకటించియుండిరి కాని బోర్డు స్పెషలాఫీసరుగారు దీనికి విరుద్ధముగా వారు మొదట ననుకొనినట్లు ఎనిమిది స్కూళ్లలోను క్రమముగా ఆరు సంవత్సరములలో సంస్కృతం తీసివేయ నిశ్చయించినట్లును, దీని కనుగుణముగా ఈ సంవత్సరము మొదటి ఫారములోను మరుసటి సంవత్సరము రెండవ ఫారములోను సంస్కృతమునకు విద్యార్థులను జేర్చుకొనరాదనియు బోర్డు హైస్కూళ్ల హెడ్‌మాస్టరులకు ఉత్తరువులు పంపియున్నారు. ఎనిమిది స్కూళ్ళలో గల పండితులు నీ సంవత్సరమునకు టెంపొరరీగానుంచ ననుజ్ఞ యిచ్చినట్లు కూడ నుత్తరువులు పంపియున్నారు. ఇవి ప్రజాభిప్రాయమునకే గాక ప్రభుత్వమువారి తే 26-5-48 యుత్తరువులకు విరుద్ధము.

సంస్కృతమును మూడు స్కూళ్లలో మాత్రమే అందును ఒకటవ ఫారములోనే (ఈవత్సరమునకు) తొలగించుట యీ మూడు స్కూళ్లలో ప్రారంభించిన విద్యార్థులకు నష్టములేకుండుటకై సంస్కృతాంధ్రములు జెప్పవర్హతయున్న పండితులను వేసికొనవలయుననిగదా ప్రభుత్వమువారి యుద్దేశము. ఓ. ఓ. లో గల రెండుపేరలను సమన్వయము జేసికొనినచో మూడు స్కూళ్లలో మాత్రమే క్రమముగా సంస్కృతము తొలంచి రెండవ ఫారమునుండి యిదివరలో సంస్కృతము తీసికొనిన విద్యార్థులకు నష్టము లేకుండుటకై సంస్కృతము జెప్ప వర్హతగల తెలుగుపండితులను వేయవలయుననియు తక్కిన స్కూళ్లలో (ఏడు) మామూలుగా ఒకటవ ఫారమునుండియు సంస్కృతముండవలయుననియు ప్రభుత్వమువారి యుద్దేశమని స్పష్టమగుచున్నది. ఒకటవ ఫారములో అయిదు స్కూళ్లలో మాత్రమే యెత్తివేయవచ్చునుగాని తక్కినస్కూళ్లలో ఎత్తివేయరాదు. కాని ప్రభుత్వమువారు బోర్డులో గల పదిస్కూళ్లలోను 7 స్కూళ్లలో సంస్కృతమును సంస్కృత పోస్టును తీసివేయరాదని ఖండితముగా మఱల ప్రకటించిన తప్ప స్పెషలాఫీసరుగారు తమ నిర్ణయమును మార్చుకొనునట్లు లేదు.

ము. లింగమూర్తిశాస్త్రి,
క. నారాయణశర్మ, గుంటూరు.

వస్త్రాలకనీసగరిష్ట ధరలనిర్ణయం

చేనేత పరిశ్రమకు క్షేమకరంకాదు

ఇండియాప్రభుత్వానికి రాష్ట్రచేనేత పారిశ్రామిక సంఘం విజ్ఞప్తి

నిడుబ్రోలు, ఆగస్టు 11:—

చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘంవారు, కేంద్రప్రభుత్వంవారి కీలాగు విజ్ఞప్తిని పంపియున్నారు.

"నూలుధరలు విపరీతంగా పెరగడంవలన, మజూరీలు గిట్టక బాధపడుతున్న చేనేతపారిశ్రామికుల దుస్థితిని, అధికధరలకెట్టి బట్టలు కొనలేకుండా వున్న పాటకవంయొక్క యిబ్బందిని తొలగించే సదుద్దేశముతో భారతప్రభుత్వంవారు ప్రతిబట్టలు నూలు కంట్రోలు ఆర్డరును ప్రవేశపెట్టివంరులకు, యీ సంఘంవారు ప్రభుత్వంవారిని అభినందిస్తున్నారు.

కాని చేనేతపారిశ్రామికులకున్న ఇబ్బందులను పరిశీలించి, వారి పరిశ్రమాభివృద్ధికి ప్రత్యేక సౌకర్యాలను కలిగిస్తూ, కంట్రోలు ఆర్డరును అమలుపరచాలని ప్రభుత్వంవారిని కోరుచున్నారు.

కంట్రోలు ఆర్డరు 10 వ నిబంధనను అనుసరించి, టెక్స్‌టైలు కమీషనరుగారు ప్రత్యేకించిన అన్నిరకముల వస్త్రములకు గరిష్ఠ కనీసధరలను నిర్ణయించవచ్చును. ఈ నిబంధనను అమలుపరచాలంటే చేనేతపారిశ్రామికుల ప్రస్తుతస్థితిగతులను పూర్తిగ పరిశీలించాలి.

మూడు వర్గాలవారు

కంట్రోలు ఆర్డరు భారతదేశం అంతటికి వర్తిస్తుంది. భారతదేశం ప్రతిపట్టణం, ప్రతిపల్లెలోను చేనేతపారిశ్రామికులున్నారు.

చేనేత వస్త్రోత్పత్తి విధానాన్ని బట్టి చేనేతపారిశ్రామికులను 3 వర్గాలుగా విభజించవచ్చును.

(1) నూలును అరువుకో, రొక్కమునకో కరీదుచేసి, సొంతంగా నేసుకొని, బట్టలమ్ముకొనేవారు.

(2) సహకారసంస్థలలోను, ప్రభుత్వంవారి చేనేతకేంద్రాలలోను, చరఖాసంఘపు ఉత్పత్తి కేంద్రాలలోను, యింకా యిట్టి యితరములైన సంస్థలలోను పనిచేసేవారు.

(3) వర్తకులవద్ద, చేనేతవస్త్ర వ్యాపారులవద్ద నూలునుతీసుకొని, కూలికి వస్త్రాలు నేసియిచ్చేవారు.

మొదటి వర్గంవారు, రైతులుగాని, యితరులుగాని యిచ్చే ఒప్పందముల ప్రకారం పడుకులు తయారుచేసి, యిస్తూవుంటారు. మార్కెట్టుపరిస్థితుల ననుసరించి, యెప్పటికప్పుడు అవసరమైన రకాలను నేసి, వస్త్ర వ్యాపారులకుగాని, సంతలలోగాని, వీధుల వెంట తిరిగిగాని అమ్ముకొంటారు. రెండు మూడు వర్గాలవారికి, రకాలు నేసేదానిలో స్వతంత్రత లేదు. ఆయాసంస్థలు ఆయావ్యాపారస్థులు నిర్ణయించే రకాలను కూలికి తయారుచేయిస్తూవుంటారు.

భారతదేశంలో బట్టలునేసే మిల్లులు దాదాపు 400లకు పైగా వుండును. ప్రతిమిల్లులోను నియమిత సాంఖ్యంకలిగిన 20 లేక 25 రకాల వస్త్రాలు తయారగును. ఉత్పత్తి కాబడే రకాలు చాలా మితంగా వుంటాయి. కాబట్టి వాటియొక్క నాణ్యతనుబట్టి ఆవస్త్రాలకు సుళువుగా గరిష్ఠధరలను నిర్ణయించవచ్చు. మిల్లులవారుకూడా మార్కెట్టుపరిస్థితుల ననుసరించి రకాలు మార్చడం జరుగుతూ వుంటుంది. అయినప్పటికి ఒకసారి నిర్ణయింపబడినరకం కొన్నివందల చేర్లరకాలు తయారైతేనేగాని, యింకొకరకం ఉత్పత్తికి దిగరు. అందువలన యెప్పటి కప్పుడు మిల్లువస్త్రాలకు ధరలు నిర్ణయించడం సుళువుగానే జరుగుతుంది.

చేనేత పరిశ్రమ పరిస్థితులు వేరు

చేనేత పరిశ్రమ పరిస్థితులు వేరు. భారతదేశంలో లక్షలకొలది మగ్గాలున్నవి. కోట్లకొలది పారిశ్రామికు లీవృత్తిపై ఆధారపడివున్నారు. చేనేతవస్త్రాల రకాలు, మిల్లువస్త్రాలలాగా మితంగా వుండవు. ఒక సంస్థకు యింకొక సంస్థకు, ఒక వ్యాపారస్థునికి అదే కేంద్రములోని యింకొక వ్యాపారస్థునికి రకాలను తయారుచేయించే దానికి యెలాంటి సంబంధం వుండదు. ఒక మగ్గమీద తయారు కాబడేదానికి, యింకొక మగ్గంమీద తయారుకాబడేదానికి కూడా యేమీ సంబంధం వుండదు. రకాలలోనే గాదు రంగులలోను నాణ్యంలోను కూడ అంతే. ఇదే చేనేత పరిశ్రమయొక్క ప్రత్యేకత. విదేశీ, స్వదేశీ మిల్లులపోటికి తట్టుకొనలేక క్షీణించి పోతూవున్న చేనేతపరిశ్రమ యీ నాడు కొనవూపిరితో వుండి ఒక కోటి కార్మికులకు, చాలీ, చాలని గంజినైనా ప్రసాదించ గలుగుతూ వున్నదంటే, దానికి కారణము భారతదేశములో వున్న కోట్లకొలది కూలీలకు, కుచేరులకు వారి వారి అభిరుచులను బట్టి వారి కవసరమైన అన్ని రకాల వస్త్రాలను యప్పటికప్పుడు తయారుచేసి, సరఫరా చేస్తూ వుండడమే.

ఇల్లాంటి పరిస్థితులలో కంట్రోలు ఆర్డరు 10 వ నిబంధనను అనుసరించి, చేనేత వస్త్రాలలో రకాలను ప్రత్యేకించడం యెలాగు, ధరలు నిర్ణయించడము యెలాగు?

చేనేతవస్త్రోత్పత్తి కవసరమైన ముడి వస్తువులయొక్క (నూలు) ధరల నిర్ణయం జరిగేయెడల, ఆధరల ననుసరించే ఆ ముడి వస్తువులతో తయారుకాబడే చేనేత వస్త్రాలకు ధర యేర్పడుతుంది. కావున చేనేత వస్త్రాలలో రకాలను ప్రత్యేకించడంవలన గాని, ధరలు నిర్ణయించడంవలనగాని మిల్లులపోటీతో యిప్పటికే కమిలిపోతున్న చేనేత పారిశ్రామికుల క్షేమానికి భంగం వాటిల్లుతుందని యీసంఘంవారు అభిప్రాయపడుతున్నారు.

ప్రాతినిధ్యం సమస్య

ఈ విషయములో అనుభవము కల్గిన చేనేతపారిశ్రామికుల సలహాల తీసుకొని, పాటించాలి. ఇల్లాంటి ముఖ్యవిషయములలో సలహాల నొసంగుటకొరకే కంట్రోలు బోర్డు నియమింపబడింది. కాని చేనేత పారిశ్రామికులకు ప్రాతినిధ్యం తగినంత లేదు. వస్త్రోత్పత్తి దామాషాను అనుసరించి చేనేతపారిశ్రామికులకు ప్రాతినిధ్యం ఒసంగాలి. చేనేతపరిశ్రమ ఉపసంఘంలో, నిజమైన చేనేతపరిశ్రమ ప్రతినిధులను చేర్చాలి. 10 వ నిబంధనను తరుచితిగా పరిరక్షించి చేనేతపరిశ్రమ పతనంగాకుండా చూచి, కోటిపారిశ్రామికుల క్షేమాన్ని కాపాడటం ప్రభుత్వంవారి బాధ్యతయైయున్నది.

కంట్రోలు ఆర్డరులోని, 13, 14 నిబంధనలను అనుసరించి, వస్త్రాలవిడుదలకు నిర్ణయింపబడిన కాలపరిమితిని చేనేతవస్త్రాలకు రాట్నాలమీద తయారుకాబడిన నూలుకు వర్తించకుండాచేసి పరిశ్రమాభివృద్ధికి సహాయపడినందులకు ప్రభుత్వంవారికి యీసంఘంవారు వారికృతజ్ఞతను ప్రకటించుచున్నారు.

చర్చిల్ - రూజ్వెల్టు సంభాషణలు

(1-వ పేజి తరువాయి)

జర్మనీపై గొప్పవిజృంభణ

లెదర్సుప్రభువు, కెనడా నాకాధికారులు నేడు సమావేశములు జరిపిరి. జర్మనీపై గొప్ప విజృంభణము సాగించుటకు యింకా యెక్కువమంది మనుష్యులను సామగ్రిని చేరవేయు నేర్పాట్లవిషయమై వీరు చర్చించిరని తెలియుచున్నది.

రాజకీయాలనుగురించిచర్చలుజరుగును

క్విబెకునందలి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

త్వరలో జరుగనున్న చర్చిలు రూజువెల్టు సమావేశమునందు రాజకీయములకు సంబంధించిన విషయములు, సైన్యములకు సంబంధించిన విషయములుగూడ చర్చింపబడునని తెలియుచున్నది. రాజకీయ సమస్యలు యుద్ధసమయమునకు యుద్ధానంతరసమయమునకుగూడ సంబంధించియుండును. చర్చలలో పసిఫిక్ భాగము, ఆగ్నేయ-అమెరికను యుద్ధవ్యూహరచనా విధానమును రష్యావ్యూహరచనా విధానముతో సమన్వయము గావించుటకు వినియోగింపబడునని విషయజ్ఞులనుచున్నారు. ఒకవంక చర్చిల్, రూజువెల్టుగారలకును మరియొకవంక స్టాలినుకును భిన్నాభిప్రాయభేదము పొడకట్టెనను విషయమును బాధ్యతవహించిన అధికారులెవ్వరు అంగీకరించుటలేదు. ఒక అధికారి యిట్లు చెప్పెను:—

మార్షల్ స్టాలినుకు సంగతులన్నియు తెలుపుటకు ప్రత్యేకముగా యేర్పాట్లు జరిగెనని నిస్సంశయముగా తలపవచ్చును. రెండవ రంగమేర్పరుపవలెనని సోవియటురష్యా కోరుచున్న కోర్కెకు ఈ సభలో తావులేదని సూచించుట పొరబాటు. ఇప్పుడు చర్చింపబడుచున్న విషయములలో ఐరోపాయందు అఖరు విజృంభణము కొనసాగించుటకు సంబంధించిన ప్లానులు అంతర్భాగముగా నున్నవని మాత్రము ప్రస్తుతము చెప్పవచ్చును."

చౌకధాన్యాల డిపోవద్ద ఒకస్త్రీకి గాయాలు

కర్నూలు, ఆగస్టు 16:—

బుధవారమేటయందలి చౌకధాన్యాల డిపోవద్ద ఒకపోలీసు బంట్రోతు కలుగజేసిన గాయాలతో సుంకులమ్మ (22) అను నామె సర్కారు మెంటు ఆసుపత్రిలో చేర్చబడి ఆపాయస్థితిలో [illegible]

స్టేషనరీ సబ్ [illegible] రామారావు గారు ఆమెవద్దనుండి మరణ వాఙ్మూలము నిన్నరాత్రి తీసికొన్నారు.

భూమి తగాదా కొట్లాట

కర్నూలుతాలూకా నన్నూరు గ్రామంలో శుక్రవారంనాడు భూమి తగాదాకల్ల పెద్ద కొట్లాటజరిగెను. మాల చిన్న సుంకడు అను నతడు ఆస్థలమందే చనిపోయెను. గాయములతగిలిన మాల నాగడను మరొక వ్యక్తి ఆసుపత్రిలో ఆపాయస్థితియందున్నాడు. ఈసందర్భమున 6 గురు అరెస్టుచేయబడిరి. పోలీసువారి విషయమై దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

కరాచీ దినపత్రికపై ఆంక్ష

సింధు రాష్ట్రీయ పత్రికా సంపాదకుల తీర్మానం

కరాచీ, ఆగస్టు 14:—

కరాచీలో దేశభాషలలో వెలువడుతున్న హిందూ అనే పేరుగల దినపత్రికను మళ్లీ ప్రకటించుటకు ఇండియా దొరతనంవారు మతినియ్యలేదు. ఈవాళ యిక్కడ జరిగిన భారతపత్రికా సంపాదకుల సంఘం సింధు రాష్ట్రీయ శాఖవారి సభలో దీనినిగురించి చర్చజరిగింది. ఈ సభలో యీ రీతిగా పక తీర్మానమును చేశారు. 1942 ఆగష్టులో అధికారులు ముద్రాశాల మీద అధికమైన మనోవ్యథను కలిగించే నిరోధాలను విధించినందున అసమ్మతిని తెలుపుటకు అప్పుడు యీ పత్రిక యజమానులు తాత్కాలికంగా దీనిని నిలపేశారు. వారిప్పుడు దీనిని మళ్లీ ప్రకటించుటకు అనుమతి కోరితే యిండియా దొరతనంవారు అనుమతిని తిరస్కరించినందుకు యీ సభవారు మనోవ్యథతో కూడిన హాశ్చర్యమును ఆగ్రహమును వెల్లడిస్తున్నారు. ఈపత్రికను మళ్లీ ప్రకటించేందుకు ప్రభుత్వంవారి అనుమతిని బడయవలసిన అవసరం లేనేలేదు. తాత్కాలికంగా నిలిపివేయబడిన పత్రికలను మళ్లీ ప్రకటించడమునుగురించి భారత పత్రికాసంపాదకుల సభవారికిన్నీ భారతప్రభుత్వంవారికిన్నీ మధ్య జరిగిన పెద్దమనుష్యుల వడంబడికలోని మరకులు కిప్పుడు ఇండియాదొరతనంవారు జరిపిన చర్య పూర్తిగా విరుద్ధమైనదే అని స్పష్టంగానే తెలుస్తున్నది. దీనివలన న్యూసు ప్రింటు కంట్రోలు ఆర్డరును రాజకీయంగా వుపయోగించినట్లే అయింది అని సభవారు యిందుకుకూడా అసమ్మతిని తెలిపారు. ప్రభుత్వంవారి చర్య సరిగా ఆలోచించబడినది, కాదు. ఇది ఆక్షేపణార్హము, అన్యాయము. ఇది చెల్లదగినదికాదు, దేశంలో స్వాతంత్ర్యంగల పత్రికలు వుండడానికి యిది మిక్కిలి హానికరము. సింధురాష్ట్ర ప్రభుత్వంవారి విషయంలో కలుగజేసుకోవలెనని సభవారు కోరారు. సింధులో దీనికి సంబంధించిన అధికారితో మాట్లాడేందుకు సభవారొక ప్రతినిధిసంఘమును నియమించారు.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 16:—

(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం పెషిపప్పు	ఆఫీసురకం	
,, ,, ,, ,,	82-0-0	
,, బజారుధర ,,	84-8-0	85-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి	చెక్కురకం	స్టాపులేదు
ఎక్సుపెల్లర్	160-0-0	168-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి		15-0-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం		190-0-0

చక్కెర

కాన్పూరు	48-15-8	46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 16:— 1-0 గం.

పవరను 1-కి	(టోకు ధర)	58-0-0
పవరను 1-కి	(చిల్లర ధర)	58-4-0
పెట్లా బంగారు	(తులం)	76-4-0
గోల్డు మూసా తులము 1-కి		75-12-0
సీను వెండి తులము 100-కి	(రేడి)	111-0-0
వెండి తులం 1-కి		1.2 0

సురాజమల్స్

వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,
313, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

టెలిఫోన్: 4555.

టెలిగ్రాములు: 'Collorium' Lahore.

కంటిపోర

జోధపూర్, భరత్‌పూర్, ఉదయపూర్ సంస్థానాలకు మాజీప్రధానియైన పండిట్ దామోదర్‌దాస్‌గారి కుమారుడు పండిట్ ఎస్. ఎల్. భార్గవ, బారెట్లాగారి ప్రశంసాలేఖలోని భాగములు. "పెరల్ కొలోరియం ఐడ్రాప్సు రిజిష్టర్డును వాడుటవలన ఒక్కమాసంలో నా కంటిపొరలు పోయినవి. దీనిని కనిపెట్టినవారికి నేనెంతో కృతజ్ఞుడను. యిది ప్రపంచంలో తొమ్మిదవ వింత యని నా వుద్దేశ్యము.

పోర, హైపోమ్యోఫియా

సవాల్ సంస్థాన ప్రధానియైన ఖాన్ బహదూర్ ఫతే-యుల్-ముల్కు హుజరత్ ఆలీఖాన్ సాహెబ్‌గారు యిట్లు వ్రాస్తున్నారు:—"పెరల్ కొలోరియం ఐడ్రాప్సు రిజిష్టర్డు నా కళ్లకు ఆశ్చర్యకరమైన గుణాన్ని కలుగజేసినవి.

ఇటువంటి ప్రశంసా లేఖలు వేలకు వేలున్నవి.

పుట్టు గ్రుడ్డి తప్ప యితర కంటివ్యాధులన్నిటిని కుదుర్చును. డాక్టర్లు నయముకాదని చెప్పిన 375000 నేత్రరోగులకు నయమైనది. దాని నాణ్యతకు, పేరు ప్రతిష్ఠలకు గత 16 సంవత్సరాలనుంచి అది బహుమానాలను పొందుతున్నది. సుప్రసిద్ధ కంటివైద్యులు, హకీంలు, రాజులు, మహారాజులు, నవాబులు దీనిని సిఫార్సు చేయుచున్నారు. మందు వాడే విధానం మందుతో పాటు అన్ని భాషలలోను జతపర్చబడును. వెలలు: ప్రత్యేక పాటెన్సీ రు. 12/12/-
కొంచెం పెద్దది రు. 4/12/- చిన్నది రు. 2/8/-
ప్యాకింగు పోస్టేజి వేరు. నమ్మకమైన కెమిస్టులందరివద్ద దొరకును లేక H (2-81)

Manager, PEARL & CO., (Regd.)
(A. P.) Bungalow No. 9, Abbot Road, LAHORE.

వేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగుపదమును వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవీనవైద్యక్రమతత్వము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

చెప్పులు బుజాన పెట్టుకొని

పోతున్నావా?

చెప్పులను ఇలా కాపాడటం అనవసరమే, కాని వాటి జీవితం పొడిగించటానికి ఈ రోజుల్లో ఎక్కువ జాగ్రత్త తీసుకోవాలి.

హిందూ దేశపు ఖ్యాతిగన్న పాదరక్షలు. **Bata**

వెంటనే [illegible]ను

ఈ దిగువ ప్రతి ఒక్క జిల్లాకు జిల్లా అర్గనైజర్లు కావలెను.

కడప
అనంతపురం
కర్నూలు

మంచి అలవెన్సు, ధారాళమైన కమీషను యివ్వబడును. ఇన్సూరెన్సు వ్యాపారంలో బాగా అనుభవంగలవారు మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను.

న్యూ యిండియా అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,
నెం. 4 & 5, ఫస్టులైన్ బీచి, మదరాసు.

ప్రమాదకరమగు రుగ్మతగాని, శస్త్రచికిత్స (ఆపరేషను) గాని పొందిన తర్వాత, పూర్వబలమును తిరిగి తెచ్చుకొనుట బహుకష్టసాధ్యము. మీ కీసందర్భంలో సహాయము చేయగలిగిన దొక్కటియే - మంచి పోషణనిచ్చు ఆహారము. కాని, చాలమందికి కాల్లెంత బలహీనముగా నుండునో జీర్ణకోశమంత బలహీనముగా నుండును. ఆహారము కవబడినను, తలపునకు వచ్చినను మీరు ఆహ్వానించుకొందురు.

డాక్టర్లు సూచించుచున్న రోగికి హార్లిక్సు నిచ్చి అనేకపర్యాయములు ఈపరిస్థితులనుండి రక్షించినారు. హార్లిక్సు జీర్ణకోశమునకు శ్రమ కల్పించని ఆహారము. దాని పుష్కలమైన సుగాఢ సన్నగిలిన ఆకలిని యథాప్రకారము చేయును. శరీరబల పునర్నిర్మాణమునకు బలయుపదార్థములన్నియు హార్లిక్సునందుండుటచే అది పరిపూర్ణమైన పరియాప్తఆహారము.

హార్లిక్సు అపేయమైన బలమును శక్తిని వారి రక్తనాళములలోనికి పంపుటచే వీనకు వేలుజనులు శీఘ్ర స్వాస్థ్యమును పొందిరి. నేడే మీ స్టోరునుండి హార్లిక్సును తెచ్చుకొనుడు.

హార్లిక్స్ స్వాస్థ్యమును వేగిరపరచును.

H. 4141

ఎండకుగాని నీళ్ల తడివల్లగాని శిరా చెడదు. అనేక రంగులలో దొరకును మురికిగాదు. కాగితమును చెరుపదు. రేడియో శిరాలు జనాదరణ పొందుటకు యివి కొన్ని కారణాలు.

రేడియో యింకు డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ, మద్రాసు.

Edited, Printed& Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press,
7, Thambu Chetry St, Madras.